www.akshratimes.com
తెలుగు దినపత్రిక
# అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
RNI.NO : APTEL/2022/90211
సంపుటి : 04 సంచిక : 007 పేజీలు : 08, వెల రూ. 1 రూ/ www.akshratimes.com మంగళవారం 21 - 04 - 2026
Published by ANANTAPURAM : Circulated in Anantapuram, Satya Sai, Vijayavada, Ysr Kadapa, Annamayya, Prakasham, Bapatla,Ntr, Karimnagar,Guntur,East Godavari, West Godavari, Kakinada, Eluru, Sri Potti Sriramulu Nellore, Kurnool



## హైదరాబాద్ మెట్రో ప్రయాణికులకు గుడ్ న్యూస్
## ఇక ఉదయం 5 గంటలకే సర్వీసులు?

# సచివాలయ వ్యవస్థ పటిష్టతకు కీలక అడుగు

- 19 మందికి జిల్లా అధికారులుగా పోస్టింగ్
- సచివాలయాల వ్యవస్థ పటిష్టతకు ప్రభుత్వం కీలక నిర్ణయం
- 19 మంది అధికారులను జిల్లా స్వర్ణ గ్రామ, వార్డు ఆఫీసర్లుగా నియామకం
- పంచాయతీ రాజ్ శాఖ నుంచి డిప్యూటేషన్‌పై అధికారుల బదిలీ




**అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌లో గ్రామ, వార్డు సచివాలయాల (జీఎస్‌డబ్ల్యూఎస్) వ్యవస్థను మరింత పటిష్టం చేయడంపై ప్రభుత్వం దృష్టి సారించింది. పర్యవేక్షణ, సమన్వయాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా 19 మంది అధికారులను జిల్లా స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు ఆఫీసర్లుగా (డీఎస్‌డీఎస్‌డబ్ల్యూవో) నియమిస్తూ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు విభాగం ఉత్తర్వులు విడుదల చేసింది.సచివాలయాల కోసం మూడంచెల పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయాలన్న ప్రభుత్వ నిర్ణయంలో భాగంగా ఈ నియామకాలు జరిగాయి. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో ఇటీవల పదోన్నతులు పొందిన 20 మంది చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ల (సీఈవో) నుంచి 19 మంది సేవలను స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు విభాగానికి కేటాయించారు. - మిగతా 2 లో

## తల్లి, చెల్లి, బాబాయ్
# ఎవరైనా ఒకటే

- రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు
- జగన్ క్రిమినల్ రాజకీయాలపై ఆ పార్టీ కార్యకర్తలు ఆలోచించాలని చెప్పిన మంత్రి నిమ్మల రామానాయుడు
- వివేకా హత్య తరహాలోనే దస్తగిరి హత్యకు ప్లాన్ చేశారని విమర్శ
- అధికారం, డబ్బు కోసం జగన్ సొంతవారినైనా బలిచేస్తారని ధ్వజం
- ఓటమి తర్వాత కూడా 'నరుకుతాం, చంపేస్తాం' అంటున్నారంటూ మండిపాటు




**అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌లో అధికారం, ఆస్తులు, డబ్బు కోసం ఎంతకైనా తెగించే ఒక 'విష సంస్కృతిని' వైసీపీ, ఆ పార్టీ అధ్యక్షుడు జగన్ ప్రవేశపెట్టారని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కడపలో వైసీపీ కార్యకర్త పెద్ద దస్తగిరి హత్య వెనుక తాడేపల్లి ప్యాలెస్ స్క్రిప్ట్ ఉందని, సొంత పార్టీ శ్రేణులనే రాజకీయ ప్రయోజనాల కోసం బలి చేస్తున్నారని ఆయన ఆరోపించారు. సోమవారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వైఎస్ వివేకానంద రెడ్డి హత్య నుంచి పెద్ద దస్తగిరి హత్య వరకు అంతా ఒకే పద్ధతిలో జరుగుతోందన్నారు."రాజకీయ లబ్ధి కోసం సొంత బాబాయినే గొడ్డలిపోటుతో హతమార్చిన చరిత్ర ఆ పార్టీది. అదే బాటలో నేడు కార్యకర్తల ప్రాణాలను కూడా బలితీసుకుంటున్నారు" అని రామానాయుడు మండిపడ్డారు. కడపలో పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన దస్తగిరిని నిర్దాక్షిణ్యంగా పొట్టనబెట్టుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్మోహన్ రెడ్డికి అత్యంత సన్నిహితుడైన మాజీ డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి తన రూ.100 కోట్ల రియల్ ఎస్టేట్ లావాదేవీలకు అడ్డుగా ఉన్నాడనే కారణంతోనే దస్తగిరిని హత్య చేయించారని ఆరోపించారు. "వివేకా హత్య జరిగినప్పుడు రక్తపు మడుగులో ఉన్న - మిగతా 2 లో

## నేడు రాజస్థాన్‌లో మోదీ ప్రారంభించాల్సిన
# రిఫైనరీలో భారీ అగ్నిప్రమాదం

- రాజస్థాన్ హెచ్‌పీసీఎల్ రిఫైనరీలో అగ్నిప్రమాదం
- ప్రధాని మోదీ ప్రారంభోత్సవానికి ఒకరోజు ముందు ఘటన
- మంటలను అదుపు చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది
- ప్రమాదంలో ప్రాణనష్టంపై అధికారిక ప్రకటన లేదు
- ప్రారంభోత్సవ కార్యక్రమంపై నెలకొన్న అనిశ్చితి



**రాజస్థాన్ :** రాజస్థాన్‌లోని బలోత్రా జిల్లా పచ్‌పద్రాలో ఉన్న హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌పీసీఎల్) రిఫైనరీలో సోమవారం అగ్నిప్రమాదం సంభవించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేడు ఈ రిఫైనరీని ప్రారంభించాల్సి ఉండగా, ఒక్కరోజు ముందే ఈ ఘటన జరగడం తీవ్ర కలకలం - మిగతా 2 లో

## పుట్టినరోజున సతీసమేతంగా అన్న క్యాంటీన్‌లో చంద్రబాబు వడ్డన




- విజయవాడ పటమటలోని అన్న క్యాంటీన్ కు వెళ్లిన చంద్రబాబు., భువనేశ్వరి
- అల్పాహారం కోసం వచ్చిన వారికి స్వయంగా వడ్డన
- వారితో ఆప్యాంగా మాట్లాడిన ముఖ్యమంత్రి దంపతులు
- ఏ ఒక్కరూ ఆకలితో బాధపడకూడదన్న చంద్రబాబు

**అమరావతి :** ముఖ్యమంత్రి చంద్రబాబు తన 76వ పుట్టినరోజును పేదల మధ్య నిరాడంబరంగా జరుపుకొన్నారు. విజయవాడలోని పటమట అన్న క్యాంటీన్‌ను అర్ధాంగి నారా భువనేశ్వరితో కలిసి సందర్శించి, అల్పాహారం కోసం వచ్చిన వారికి స్వయంగా వడ్డించారు. అనంతరం అక్కడి ప్రజలతో కలిసి వారు కూడా అల్పాహారం స్వీకరించారు. వారితో ఆప్యాయంగా మాట్లాడారు. రాష్ట్రంలో ఏ ఒక్కరూ ఆకలితో బాధపడకూడదనేదే తమ ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా చంద్రబాబు స్పష్టం చేశారు.గత ప్రభుత్వం పేదలపై కడుపుమంటతోనే అన్న క్యాంటీన్లను దుర్మార్గంగా - మిగతా 2 లో


# సంస్కృతం భారతదేశానికి ఆత్మ

- ప్రజలు ఈ భాష నేర్చుకోవాలి
- ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్
- పుస్తకాలతో కాకుండా సంభాషణ ద్వారా భాష సులువుగా వస్తుందని వ్యాఖ్య
- సంస్కృతంపై ప్రజల దృక్పథంలో మార్పు రావడం సంతోషకరమన్న ఆర్ఎస్ఎస్ చీఫ్




## జపాన్‌లో 7.4 తీవ్రతతో భారీ భూకంపం

- సునామీ హెచ్చరికలు జారీ చేసిన అధికారులు
- తీర ప్రాంతంలో మూడు మీటర్ల మేర అలలు ఎగిసిపడవచ్చన్న జపాన్ మెట్రోలాజికల్ ఏజెన్సీ
- ఉత్తర జపాన్‌లో సన్రికు ప్రాంతంలో భూకంపం







## కేసీఆర్ జగిత్యాల సభకు హరీశ్ రావు గైర్హాజరు

- తెర వెనుక కీలక వ్యూహం!
- చాలా రోజుల తర్వాత జగిత్యాలలో కేసీఆర్ బహిరంగ సభ
- ఈ కీలక సభకు దూరంగా హరీశ్ రావు.. హుటాహుటిన ఢిల్లీకి
- కాళేశ్వరం కమిషన్‌పై హైకోర్టు తీర్పు నేపథ్యంలో న్యాయసలహా కోసం పయనం
- ఎమ్మెల్యేల ఫిరాయింపులపైనా న్యాయపరమైన కార్యాచరణకు సన్నాహాలు
- హరీశ్‌తో పాటు వినోద్ కుమార్, వద్దిరాజు రవిచంద్ర కూడా ఢిల్లీకి

## కాళేశ్వరం ఆలయ అభివృద్ధి పనులకు
# సీఎం రేవంత్ రెడ్డి భూమిపూజ



- భూపాలపల్లి జిల్లా పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- కాళేశ్వర ముక్తేశ్వరస్వామిని దర్శించుకున్న సీఎం
- రూ.198 కోట్లతో చేపట్టబోయే అభివృద్ధి పనులకు శ్రీకారం

**హైదరాబాద్ :** కాళేశ్వరంలోని ఆలయ అభివృద్ధి పనులకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూమి పూజ చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా పర్యటనకు వెళ్లిన ముఖ్యమంత్రి తొలుత కాళేశ్వరంలోని కాళేశ్వర ముక్తేశ్వరస్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం రూ.198 కోట్లతో చేపట్టబోయే ఆలయ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి భూమిపూజ - మిగతా 2 లో

# కాళేశ్వరంపై సీబీఐ విచారణలో అడుగు ముందుకు

- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- మేడిగడ్డ వద్ద పియర్స్ వద్ద శాంపిళ్ల సేకరణను పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి
- డ్రోన్ బేస్డ్ జీపీఆర్ టెస్ట్‌కు సంబంధించి సీఎంకు వివరించిన అధికారులు
- అనంతరం మీడియాలో మాట్లాడిన సీఎం
- కేసీఆర్ వచ్చి ప్రాజెక్టు పేరు మార్చి, అంచనాలు మార్చి అవినీతికి తెరతీశారని సీఎం విమర్శించారు



**హైదరాబాద్ :** మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీల పరిస్థితిపై సమీక్షించామన్న సీఎం రేవంత్ రెడ్డి మూడు బ్యారేజీల పరిస్థితిపై అధ్యయనం చేసిన అధికారులతో చర్చించామని తెలిపారు. కాళేశ్వరం వద్ద ఎల్ అండ్ టీ గెస్ట్‌హౌస్‌లో జరిగిన సమీక్ష సమావేశంలో కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల లోపాలపై ఎలా ముందుకెళ్లాలో ఒక స్పష్టత వచ్చిందని ముఖ్యమంత్రి తెలిపారు. సమస్యను అర్థం చేసుకోవడమే సగం పరిష్కారం ఉందని అన్నారు. ఇకనుంచి జరిగే ప్రతీ పనిలో ఎన్‌డీఎస్ఏ మార్గదర్శకాలకు అనుగుణంగా ముందుకు వెళ్లాలని, ప్రతీ పనిలో ఎన్‌డీఎస్ఏ అనుమతి తీసుకుని పనిచేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.అనంతరం మీడియా సమావేశంలో గత ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ప్రాజెక్టును యథాతథంగా కొనసాగిస్తే లాభం ఉండదని కేసీఆర్ భావించారన్న సీఎం కేసీఆర్ వచ్చి పేరు మార్చి, అంచనాలు మార్చి అవినీతికి తెరతీశారని సీఎం విమర్శించారు. రూ.34 వేల కోట్ల ప్రాజెక్టును రూ.1.50 లక్షల కోట్లకు పెంచారని అన్నారు. తనకు రాజకీయ, ఆర్థిక ప్రయోజనాలు చేకూరుతాయని భావించారని, ఆనాడు గవర్నర్ నరసింహన్‌ను మధ్యపెట్టి అబద్ధాలు చెప్పించారని తెలిపారు. - మిగతా 2 లో

# సంపాదకీయం

## నీటి గుడి

కాశీలోని ఒక ముసలామెకు రోజులు ముగిశాయి. యమభటులు వచ్చి 'అవా... బయలుదేరు...' అంటే ఆమె అందుకే కాచుకుని ఉన్నట్టు ఒకటీ అరా వస్తువులు ముల్లె కట్టుకొని 'పదండి నాయనా'... అని కదలబోయింది. విష్ణుభటులు ప్రత్యక్షమయ్యారు. 'మీరెందుకు వచ్చారు' అన్నారు యమభటులు ఆశ్చర్యపోయి. 'ఈ అవ్వ మా కేండేటు. స్వర్గానికి పిల్చుకపోవడానికి వచ్చాము' అన్నారు. 'అంత ఘనకార్యం ఏం చేసిందీ అవ్వ. కొంపదీసి యజ్ఞాలుగానీ చేసిందా' అన్నారు యమభటులు. 'అంతకు మించే చేసింది. అవ్వకు కొడుకూ బిడ్డా ఎవరూ లేరు. ఉన్న ఒక్క ఇల్లు అమ్మేసి ఈ కాశీలో చలివేంద్రం పెట్టింది. ఇక్కడ రోజూ వచ్చే భక్తులు, బైరాగులు ఈమె పెట్టిన కుండల్లోని నీళ్లు తాగి దప్పిక తీర్చుకున్నారు. ఒక్క దప్పిక తీరిస్తే నూరు అశ్వమేధ యాగాల పుణ్యం. మరి ఈమె పుణ్యం లెక్కవేయడానికి మీ చిత్రగుప్తుడి చిట్టాపద్దులు సరిపోతాయా' అని అవ్వను పల్లకీ ఎక్కించి, పూలవానలో స్వర్గలోకానికి తోడ్కొని వెళ్లారు. ఈ ఎండల్లో వినదగ్గ కథే ఇది. అదేమిటో యుగాలు గడిచినా రంతిదేవుణ్ణి తలదన్నే ఉదారపురుషుడే కానరావడం లేదు. దానాలకు అన్నీ పోగా 48 రోజులు ఉపవాసం ఉన్న రంతిదేవుడికి కొంత జావా, కొన్ని నీళ్లు దక్కాయి. జావ తాగబోతే ఒక బ్రాహ్మణుడు వచ్చి 'ఆకలి' అన్నాడు. ఇచ్చేశాడు. నీళ్లు తాగబోతుంటే ఒక శూద్రుడు వచ్చి 'దప్పిక' అన్నాడు. ఇచ్చేశాడు. పాత్రలో ఉన్న చివరి నీటి చుక్కలను తాగుదామనుకునేలోపు ఒక పంచముడు వచ్చి 'అయ్యా... దప్పికతో చచ్చేలా ఉన్నాను' అనంటే ఆ చివరి నీటి చుక్కలతో పంచముడి పెదవులు తడిపాడు. అప్పుడు ఆగలేక విష్ణువు ప్రత్యక్షమై 'నీ త్యాగం ముందు నా వైకుంఠం దిగదుడుపు' అన్నాడు. 'నీకేం కావాలో కోరుకో' అనీ అన్నాడు. 'నాకేం వద్దు. ఈ లోకంలో ఎవరినీ దప్పికతో ఉంచొద్దు' అన్నాడు రంతిదేవుడు. 'తథాస్తు' అన్నాడు విష్ణువు. ఈ భగభగమండే ఎండల్లో అలా రోడ్డు మీద వెళితే ఈ 'తథాస్తు' ఏ మేరకు సిద్ధించిందో తెలుస్తుంది. పనుల మీద ఊరుగాని ఊరుకు వస్తారు చాలామంది. ఉన్న ఊళ్లోనే రెక్కాడితేగాని డొక్కాడని బతుకుకై బయలుదేరుతారు చాలామంది. జనుల ఆకలి తీర్చడానికి తిండి బుట్టలు వీపున కట్టుకుని తిరిగేవారు వేలమంది. ఇక ఈ దేశంలో కోట్ల మందికి ట్రంకు రోడ్డే ఆఫీసు, మెయిన్‌రోడ్డే షాపు. కాసింత చెట్టు నీడ కూడా దొరకని ఈ పొడవైన, నిర్దాక్షిణ్యమైన, నల్లటి రోడ్డు మీద వేసవిలో బతుకులు వెళ్లమార్చే వారంతా ఉష్ణాన్ని తట్టుకోగలరేమోగానీ దప్పికను తట్టుకోగలరా? ఏం కావాలి వీరికి? మన మనసు చల్లదనం. అది మన చేత పెట్టించే చలివేంద్రం. తడి గుడ్డ కట్టిన, చూడగానే ప్రాణం లేచి వచ్చే చల్లని మంచినీరు!'అప ఏవ ససర్జాదౌ' స్మృతివాక్యం. అంటే 'పరమాత్ముడు మొదట నీరు సృష్టించాడు'. నారము నీరును, ఆయనము నివాసము చేసుకున్నవాడు నారాయణుడు. 'నీటిలో రుచిని నేను' అన్నాడు భగవద్గీతలో కృష్ణుడు. నీళ్లతో సేవ చేయడమంటే దేవునికి పూజ చేయడమే. 'పానీయం పరమం దానం'. నీటిదానం అన్ని దానాల్లోకెల్లా గొప్పది. పామరులు ఈ మాటనే 'కుండలో నీళ్లు పోస్తే పుణ్యం వాగు పారినట్టు' అన్నారు. 'దాహం అన్నవాడికి లేదనకు. లక్ష్మి ఇల్లు కదలుతుంది' అని హెచ్చరించారు. ఉత్తర భారతాన 'ప్యావూ' అని పిలిచే చలివేంద్రాల సంస్కృతి ఉంది. ఇంటి బయట, వీధి చివర ఎవరో అజ్ఞాతవ్యక్తులు పెద్ద పెద్ద రజాయిలు పెట్టి నీళ్లు నింపుతుంటారు. ఎండన పడి వెళ్లేవాళ్లంతా తాగుతుంటారు. అజ్ఞాతంగా ఎందుకు? దప్పిక తీర్చి చెప్పుకోకూడదు. దప్పిక తీర్చామని అహానికి పోకూడదు. దప్పిక తీరినవారు ఫలానా వారికి రుణపడ్డామని అనుకోకూడదు. నీరు దైవసొత్తు. మనిషి సృష్టించింది కాదు. దైవసొత్తును మరో మనిషికి చేరవేయడంలో మన ఘనకార్యం ఏముంది? మరైతే మన దేశంలో చలివేంద్రాలు అత్యధికంగా ఉన్న రాష్ట్రం ఏదో తెలుసా? కేరళ. గతంలో తెలుగునాట ఎండలు వస్తే పోటీలు పడి చలివేంద్రాలు పెట్టేవారు. ఇప్పుడు రీల్స్ చూడటంలో పడి బిజీగా ఉంటున్నారు. గ్లాసెడు నీరు ముంచి ఇచ్చి పోగేసుకునే సంతృప్తికి కౌంటింగ్ మెషీన్ లేదని వీరికి తెలిసేదెలా? ఎండాకాలంలో పుణ్యయాత్రలకు రెడీ అవుతుంటారు చాలామంది. మంచిదే. కాని మన ఇంటి ముందే ఒక గుడి కట్టే వీలుండే ఈ కాలాన్ని మిస్ చేసుకోవద్దు. నీటి గుడి కట్టండి. నీరున్న కుండలో దేవుడు ఉన్నాడు!

## తల్లి, చెల్లి, బాబాయ్ ఎవరైనా ఒకటే



మొదటిపేజీ తరువాయి - మృతదేహాన్ని గుండెపోటుగా చిత్రీకరించి, సాక్ష్యాలను ఎలా తుడిచిపెట్టారో, నేడు దస్తగిరి హత్య విషయంలోనూ అదే పంథాను అనుసరిస్తున్నారు. హత్య చేసిన నిందితులు నేరుగా వెళ్లి నిత్యానంద రెడ్డిని కలవడం చూస్తుంటే, ఈ హత్యల వెనుక ఎవరి అండదండలు ఉన్నాయో స్పష్టమవుతోంది. రాష్ట్రంలో హత్యారాజకీయాలకు, గొడ్డలి సంస్కృతికి వైసీపీ కేరాఫ్ అడ్రస్‌గా మారింది" అని నిమ్మల విమర్శించారు.వైఎస్సార్సీపీ అధినేత జగన్‌ది రాజకీయ ఆలోచన కాదని, అది పక్కా 'క్రిమినల్ మైండ్' అని మంత్రి తీవ్రంగా విమర్శించారు. గతంలో జగన్ పరామర్శ యాత్రలో జరిగిన ఘటనను గుర్తుచేస్తూ, "సాధారణంగా రోడ్డు మీద ఎవరైనా ప్రమాదానికి గురైతే మానవత్వంతో ఆసుపత్రికి పంపిస్తాం. కానీ జగన్ తన కాన్వాయ్ చక్రాల కింద సొంత కార్యకర్త నలిగి చనిపోతుంటే, కారు కింద నిమ్మకాయ నలిగినట్లుగా భావించి, ఆ శవాన్ని పొదల్లోకి విసిరేసి వెళ్లారంటే ఆయనలో మానవత్వం ఉందా?" అని ప్రశ్నించారు. అధికారం, డబ్బు తప్ప జగన్‌కు మరేమీ కనిపించవని, తన ప్రయోజనాల కోసం తల్లి, చెల్లి, బాబాయ్, కార్యకర్త ఎవరైనా ఆయన దృష్టిలో ఒక వస్తువు మాత్రమేనని దుయ్యబట్టారు. 2018 నాటి 'కోడికత్తి' డ్రామాతో సానుభూతి పొంది, ఆ కేసులో నిందితుడైన ఒక దళిత యువకుడి జీవితాన్ని బలిపెట్టారని గుర్తుచేశారు. 2024 ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పి ఓడించినా జగన్‌లో మార్పు రాలేదని రామానాయుడు అన్నారు. తనను ఓడించారనే కక్షతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందకూడదని, ప్రజలు సుఖంగా ఉండకూడదని కోరుకుంటున్నారని ఆరోపించారు. ఓటమి తర్వాత తప్పులు సరిదిద్దుకుంటామని చెప్పాల్సింది పోయి, "చంపేస్తాం, నరికేస్తాం, అంతు చూస్తాం" అంటూ వీధి రౌడీల్లా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఇది ప్రజాస్వామ్యంలో ఉండే పార్టీ లక్షణం కాదన్నారు. ప్రశాంతంగా ఉన్న రాష్ట్రంలో మళ్లీ చిచ్చు పెట్టాలని, అభివృద్ధికి అడ్డుపడాలని జగన్ ప్రయత్నిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. "జగన్ రెడ్డి గారూ.. మీ నేతలు చేసే ప్రతి కబ్జా, ప్రతి సెటిల్మెంట్ వాటా తాడేపల్లికి చేరుతున్న మాట వాస్తవం కాదా? మీ ధనదాహానికి అడ్డు తగిలితే సొంత కార్యకర్తలైనా చంపేస్తారా?" అని నిమ్మల సూటిగా ప్రశ్నించారు. వైసీపీ కార్యకర్తలు ఒక విషయం గమనించాలని, జగన్ వారిని కేవలం 'పనిముట్లు'గా వాడుకొని అవసరం తీరాక దస్తగిరిలా గాలికి వదిలేస్తారని హెచ్చరించారు. అభివృద్ధిని అడ్డుకోవడం, ప్రజలను బెదిరించడమే లక్ష్యంగా పెట్టుకున్న వైసీపీ 'గొడ్డలి పార్టీ'గా, 'రప్పా రప్పా' పార్టీగా మారిందని ఎద్దేవా చేశారు. ఈ 'రౌడీ రాజకీయం' ఇకపై సాగదని, గొడ్డలి సంస్కృతికి ఆంధ్రప్రదేశ్ ప్రజలు శాశ్వతంగా సమాధి కట్టడం ఖాయమని హెచ్చరించారు.

## నేడు రాజస్థాన్‌లో మోదీ ప్రారంభించాల్సిన రిఫైనరీలో భారీ అగ్నిప్రమాదం



మొదటిపేజీ తరువాయి - రేపింది. దేశంలోనే తొలి గ్రీన్‌ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ రిఫైనరీ కమ్ పెట్రోకెమికల్ కాంప్లెక్స్‌గా దీనిని నిర్మించారు. హెచ్‌పీసీఎల్, రాజస్థాన్ ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంతో సుమారు రూ.79,459 కోట్ల భారీ బడ్జెట్‌తో ఈ ప్రాజెక్టును చేపట్టారు. అగ్నిప్రమాదం సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది, అత్యవసర బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం గానీ, గాయాలు గానీ అయినట్లు ఇప్పటివరకు అధికారికంగా ఎటువంటి సమాచారం లేదు.ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రధాని మోదీ హాజరై, జాతికి అంకితం చేయాల్సి ఉంది. ఈ సందర్భంగా ఆయన ఎల్పీజీ ట్యాంకర్లను జెండా ఊపి ప్రారంభించి, బహిరంగ సభలో ప్రసంగిస్తారని షెడ్యూల్ లో పేర్కొన్నారు. కార్యక్రమం కోసం సుమారు 5,000 మంది పోలీసు సిబ్బందితో భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. ఈ ఘటన నేపథ్యంలో ప్రధాని మోదీ పర్యటన, రిఫైనరీ ప్రారంభోత్సవ కార్యక్రమం యథాతథంగా జరుగుతుందా లేదా అనే దానిపై అనిశ్చితి నెలకొంది. దీనిపై అధికారులు నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ప్రస్తుతం అగ్నిప్రమాదానికి గల కారణాలపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

## సంస్కృతం భారతదేశానికి ఆత్మ




మొదటిపేజీ తరువాయి - సంస్కృతం భారతదేశానికి ఆత్మ వంటిదని, దేశ సాంస్కృతిక, నాగరికత కొనసాగింపునకు ఇది అత్యంత కీలకమని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ అన్నారు. ఇవాళ ఢిల్లీలో సంస్కృత భారతి కేంద్ర కార్యాలయాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. సంస్కృతాన్ని ఆధునిక సంభాషణా మాధ్యమంగా ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ సంస్థ పనిచేస్తోంది. ఈ కార్యక్రమంలో భగవత్ మాట్లాడుతూ.. "భారతదేశం కేవలం ఒక భౌగోళిక లేదా రాజకీయ అస్తిత్వం కాదు. ఇది ఒక సజీవ సంప్రదాయం. ఈ దేశ ఆలోచనా విధానానికి, జీవన సంస్కృతికి సంస్కృతమే మూలం. అందుకే సంస్కృతం కేవలం భాష కాదు, ఈ దేశపు ఆత్మ" అని వివరించారు. భాషను నేర్చుకునే పద్ధతిపై ఆయన తన అనుభవాలను పంచుకున్నారు. "పాఠశాలల్లో శ్లోకాలను బట్టీ పట్టించడం వల్ల చిన్నప్పుడు సంస్కృతం కష్టంగా అనిపించేది. కానీ, ఇంట్లో అదే భాషను సహజంగా మాట్లాడినప్పుడు సులువుగా ఉండేది. ఏ భాషనైనా నేర్చుకోవడానికి పుస్తకాలు కాదు, నిరంతర సంభాషణే అత్యంత సులభమైన, ఉత్తమమైన మార్గం" అని సూచించారు. నిత్యం ఆ భాష మాట్లాడే వారి మధ్య ఉంటూ, వినడం, మాట్లాడటం ద్వారా భాష సులభంగా వస్తుందని తెలిపారు. దేశవ్యాప్తంగా సంస్కృతంపై మళ్లీ ఆసక్తిని పెంచడంలో సంస్కృత భారతి విజయం సాధించిందని భగవత్ ప్రశంసించారు. గత 15 ఏళ్లలో సమాజంలో సంస్కృతం పట్ల దృక్పథంలో స్పష్టమైన మార్పు కనిపిస్తోందని హర్షం వ్యక్తం చేశారు. కొత్త కార్యాలయం ఏర్పాటు సంతోషకరమే అయినప్పటికీ, అది పనికి కారణం కాదని, విస్తరించిన పనికి దక్కిన ఫలితమని ఆయన పేర్కొన్నారు.

## కాళేశ్వరంపై సీబీఐవిచారణలో అడుగు ముందుకు



మొదటిపేజీ తరువాయి - మేడిగడ్డ బ్యారేజీలో లోపాలు ఉన్నాయని 2020లోనే ఇంజినీర్లు చెప్పారని గుర్తు చేశారు. ఇంజినీర్ల లేఖలను సీఎం, ఎల్ అండ్ టీ సంస్థ పట్టించుకోలేదని ఆరోపించారు. 2023 అక్టోబర్‌లో మేడిగడ్డ బ్యారేజీ కుప్పకూలి పోయిందని ఆరోపించారు. అన్ని దాచిపెట్టి ఎన్నికల్లో లబ్ధిపొందాలని ప్రయత్నించారని, కాని ప్రకృతి మరొకటి తలచి అది పూర్తిగా కుంగిపోవడంతో ప్రపంచానికి అసలు విషయం తెలిసిందన్నారు.కాళేశ్వరంపై సీబీఐ విచారణ విషయంలో అడుగు ముందుకు పడుతోందన్న సీఎం సీబీఐ విచారణలో కదలిక వచ్చిందని తెలిసి హడావుడిగా ఢిల్లీకి వెళ్లారని తెలిపారు. కాళేశ్వరంపై సీబీఐ విచారణను అడ్డుకునేందుకే ఢిల్లీకి వెళ్లి ప్రయత్నాలు చేస్తున్నారని, కేంద్రం కాళ్లు పట్టుకునేందుకు హరీశ్‌రావు ఢిల్లీకి వెళ్లారని విమర్శించారు. మూడు బ్యారేజీల్లో నీళ్లు నింపటం ప్రమాదకరమని ఎన్డీఎస్ఏ చెప్పిందని అన్నారు. ఘోర తప్పిదాలు జరిగాయని పీసీ ఘోష్ జ్యుడీషియల్ కమిషన్ కూడా చెప్పిందని, నివేదికపై అసెంబ్లీలో సుదీర్ఘమైన చర్చ చేసి కేసును సీబీఐ విచారణకు అప్పగించామని గుర్తు చేశారు.సీబీఐ విచారణకు అప్పగించి 9 నెలలు అవుతున్నా కేంద్రం నుంచి స్పందన లేదని, కేంద్రం ప్రభుత్వం కాళేశ్వరంపై ఇప్పటికీ సీబీఐ విచారణకు ఆదేశించలేదని, 2019 నుంచి ఈ ప్రాజెక్టు ద్వారా 162 టీఎంసీలు మాత్రమే ఎత్తిపోశామని తెలిపారు. రూ.లక్ష కోట్లు ఖర్చు చేసిన ప్రాజెక్టును వృథాగా పోనీయలేమని, మరమ్మతులు పూర్తి చేసి ప్రాజెక్టును ఉపయోగంలోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు.గతంలో కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టుల వల్లే మనకు నీరు అందుతోందని తెలిపారు. సీబీఐకి అప్పగిస్తే 48 గంటల్లోనే చర్యలు తీసుకుంటామని కిషన్‌రెడ్డి అన్నారని, 9 నెలలు అవుతున్నా సీబీఐ ఎందుకు విచారణ చేపట్టలేదని ప్రశ్నించారు. న్యాయనిపుణులతో చర్చించేందుకు హరీశ్‌రావు ఢిల్లీకి వెళ్లారని బీఆర్ఎస్ నేతలు అంటున్నారని, కోర్టులో తీర్పు రిజర్వ్ అయ్యాక లాయర్లతో చర్చించటానికి ఏముంటుంది? అని ప్రశ్నించారు.అంతకుముందు మేడిగడ్డ బ్యారేజ్ పియర్స్ వద్ద శాంపిళ్ల సేకరణను రేవంత్ రెడ్డి పరిశీలించారు. కుంగిన ఏడో బ్లాక్ వద్ద డ్రిల్లింగ్ పనులు సీఎం, మంత్రులు పరిశీలించారు. బ్యారేజీ వద్ద చేస్తున్న పరీక్షల వివరాలను సీఎంకు అధికారులు వివరించారు. సీఎంతో పాటు ఎన్డీఎస్ఏ ఛైర్మన్ అనిల్‌జైన్ మేడిగడ్డ బ్యారేజీ పరిశీలించారు.జియో టెక్నికల్, జియో ఫిజికల్, జీపీఆర్ శాంపిళ్లు ఎలా తీస్తున్నారో రేవంత్ రెడ్డి పరిశీలించారు. ప్రభుత్వం మొత్తం 520 శాంపిళ్లు సేకరించి సీడబ్ల్యూఆర్పీఎస్‌కు పంపనుంది. ల్యాబ్‌లో పరీక్షల తర్వాత మేడిగడ్డ బ్యారేజీ డ్యామేజీపై పూర్తి అవగాహన వస్తుంది. డ్రోన్ బేస్డ్ జీపీఆర్ టెస్ట్‌కు సంబంధించి అధికారులు సీఎంకు వివరించారు. ప్యార్లర్ క్రాస్ హోల్ సెస్మిక్ టెస్ట్ వివరాలను కూడా సీఎంకు వివరించారు.అంతకు ముందు కాళేశ్వరం ఆలయ అభివృద్ధి పనులకు రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు. ఇవాళ కాళేశ్వరం పర్యటనకు వచ్చిన సీఎం మంత్రులతో కలిసి శ్రీకాళేశ్వర ముక్తేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రూ.198 కోట్లతో జరిగే ఆలయ అభివృద్ధి పనులకు సీఎం భూమి పూజ చేశారు. కాళేశ్వరం చేరుకున్న సీఎంకు మంత్రులు శ్రీధర్‌బాబు, వివేక్, అడ్లూరి లక్ష్మణ్ స్వాగతం పలికారు.

## కేసీఆర్ జగిత్యాల సభకు హరీశ రావు గైర్హాజరు



మొదటిపేజీ తరువాయి - చాలా రోజుల విరామం తర్వాత బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ మళ్లీ ప్రజల్లోకి వస్తున్నారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత తొలిసారిగా ఆయన ఇవాళ జగిత్యాలలో నిర్వహించనున్న 'బీఆర్ఎస్ ఆశీర్వాద సభ'లో పాల్గొని ప్రసంగించనున్నారు. ఇందుకోసం సాయంత్రం ఎర్రవల్లి ఫాంహౌస్ నుంచి ఆయన బయలుదేరను న్నారు. అయితే, పార్టీ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న ఈ సభకు కీలక నేత, మాజీ మంత్రి హరీశ్ రావు గైర్హాజరు కావడం ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.పార్టీ ముఖ్య నేతలంతా జగిత్యాల సభ ఏర్పాట్లలో నిమగ్నమై ఉండగా, హరీశ్ రావు మాత్రం పార్టీ నేతలు బి. వినోద్ కుమార్, వద్దిరాజు రవిచంద్రతో కలిసి హుటాహుటిన ఢిల్లీకి పయనమయ్యారు. కేసీఆర్ సభ జరుగుతున్న రోజే ఈ కీలక నేతలు ఢిల్లీకి వెళ్లడం వెనుక బలమైన కారణాలు ఉన్నట్లు తెలుస్తోంది. ప్రధానంగా రెండు కీలకమైన న్యాయపరమైన అంశాలపై సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాదులతో చర్చించేందుకే ఈ పర్యటన చేపట్టినట్లు పార్టీ వర్గాల సమాచారం.కాళేశ్వరం ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను సవాల్ చేస్తూ బీఆర్ఎస్ హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఈ పిటిషన్‌పై విచారణ పూర్తిచేసిన ధర్మాసనం, ఈ నెల 22న తుది తీర్పును వెలువరించనుంది. ఒకవేళ తీర్పు ప్రతికూలంగా వస్తే వెంటనే సుప్రీంకోర్టులో సవాల్ చేసేందుకు బీఆర్ఎస్ సిద్ధమవుతోంది. ఇందులో భాగంగానే ముందస్తుగా న్యాయవాదులతో మంతనాలు జరిపేందుకు హరీశ్ రావు బృందం ఢిల్లీకి వెళ్లినట్లు తెలుస్తోంది.దీంతో పాటు బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసులో స్పీకర్ తీర్పు అనంతరం చేపట్టాల్సిన న్యాయపరమైన కార్యాచరణపై కూడా ఈ పర్యటనలో చర్చిస్తున్నట్లు సమాచారం. ఓవైపు కేసీఆర్ బహిరంగ సభ ద్వారా పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపే ప్రయత్నం చేస్తుండగా, మరోవైపు కీలక నేతలు న్యాయపోరాటాలకు సిద్ధం కావడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. జగిత్యాల సభను విజయవంతం చేసేందుకు కేటీఆర్‌తో పాటు ఇతర ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు భారీగా జన సమీకరణ చేపట్టారు.


## పెద్దపల్లి జిల్లాలో దారుణం... చిన్నారిని పీక్కుతిన్న వీధికుక్కలు

### సుల్తానాబాద్ మండలం కాట్నపల్లిలో దుర్ఘటన

### ఇంటి ముందు ఆడుకుంటుండగా మూడేళ్ల బాలికపై వీధి కుక్కల దాడి

### పొలాల్లోకి లాక్కెళ్లి పీక్కుతిన్న కుక్కలు

తెలంగాణ రాష్ట్రం, పెద్దపల్లి జిల్లాలో దారుణం జరిగింది. జిల్లాలోని సుల్తానాబాద్ మండలం కాట్నపల్లిలో వీధికుక్కల దాడిలో మూడేళ్ల చిన్నారి మృతి చెందింది. దివ్యా బెహ్రా అనే బాలిక తమ ఇంటి ముందు వీధిలో ఆడుకుంటోంది. ఈ సమయంలో బాలికపై కుక్కలు దాడి చేశాయి.కుక్కలు బాలికను నోట కరుచుకుని పొలాల్లోకి తీసుకువెళ్లాయి. ఈ క్రమంలో కుక్కలు పీక్కుతినడంతో తీవ్రగాయాలతో చిన్నారి మృతి చెందింది. చిన్నారి తల్లిదండ్రులు ఒడిశా నుంచి వచ్చి ఇటుకబట్టీల్లో పని చేస్తున్నారు. తమ ప్రాంతంలో వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ హృదయ విదారకమైన ఘటనతో గ్రామంలో విషాదం నెలకొంది.



## సచివాలయ వ్యవస్థ పటిష్టతకు కీలక అడుగు

మొదటిపేజీ తరువాయి - వీరిని డిప్యూటేషన్ పద్ధతిపై వివిధ జిల్లాలకు డీఎస్‌జీఎస్‌డబ్ల్యూఓలుగా నియమించారు.తూర్పు గోదావరి, నంద్యాల, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు, నెల్లూరు, పల్నాడు, పశ్చిమ గోదావరి, విశాఖపట్నం, ఏలూరు, అన్నమయ్య, కోనసీమ, కాకినాడ, శ్రీకాకుళం, విజయనగరం, అనంతపురం, ఎన్టీఆర్, కర్నూలు, శ్రీసత్యసాయి, కృష్ణా జిల్లాలకు కొత్త అధికారులను కేటాయించారు. పోస్టింగులు పొందిన అధికారులు తక్షణమే తమకు కేటాయించిన ప్రదేశాల్లో విధుల్లో చేరాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ నియామకాల ద్వారా జిల్లా, మండల స్థాయిల్లో సచివాలయాల పనితీరు మరింత మెరుగుపడుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

## పుట్టినరోజున సతీసమేతంగా అన్న క్యాంటీన్‌లో చంద్రబాబు వడ్డన

మొదటిపేజీ తరువాయి - మూసివేసిందని ఆయన తీవ్రస్థాయిలో విమర్శించారు. అన్నం పెట్టేవారిపై తప్పుడు కేసులు పెట్టి అరెస్టు చేయడం వారి సంకుచిత మనస్తత్వానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 269 అన్న క్యాంటీన్లు పనిచేస్తున్నాయని, మరో 5 ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని వివరించారు. కేవలం రూ.5కే నాణ్యమైన, రుచికరమైన భోజనం అందిస్తుండటంతో పేదలు, కార్మికులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.అన్న క్యాంటీన్లను కేవలం ప్రభుత్వ పథకంగా కాకుండా, ఒక ప్రజా ఉద్యమంగా మార్చాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. అన్నదానంలో భాగస్వాములు కావాలని, ఇందుకు శక్తిమేర విరాళాలు ఇవ్వవచ్చని కోరారు. ఈ స్ఫూర్తికి తన అర్ధాంగి నారా భువనేశ్వరి నాంది పలికారని, తన పుట్టినరోజు కానుకగా రాష్ట్రంలోని అన్ని క్యాంటీన్ల ఒకరోజు నిర్వహణ ఖర్చు కింద రూ.76 లక్షలు విరాళంగా అందించారని తెలిపారు. ఆమెను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని చెప్పారు. క్యాంటీన్‌కు వచ్చిన ఆటో డ్రైవర్లు, కార్మికులతో మాట్లాడిన సీఎం.. భోజనం నాణ్యత, ఇతర ప్రభుత్వ పథకాల అమలు గురించి అడిగి తెలుసుకున్నారు.

## జపాన్‌లో 7.4 తీవ్రతతో భారీ భూకంపం

మొదటిపేజీ తరువాయి - జపాన్‌లో భారీ భూకంపం సంభవించింది. ఉత్తర జపాన్‌లో రిక్టర్ స్కేలుపై 7.4 తీవ్రతతో భూప్రకంపనలు వచ్చాయి. దీనితో అధికారులు తీర ప్రాంతాల్లో సునామీ హెచ్చరికలు జారీ చేశారు. తీర ప్రాంతంలో మూడు మీటర్ల మేర అలలు ఎగిసిపడవచ్చని జపాన్ మెట్రోలాజికల్ ఏజెన్సీ వెల్లడించింది. స్థానిక కాలమానం ప్రకారం సాయంత్రం 4.54 గంటలకు ఉత్తర జపాన్‌లో సన్రికు ప్రాంతంలో భూకంపం సంభవించింది. సముద్రమట్టం నుంచి 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రాన్ని గుర్తించారు. తీర ప్రాంత ప్రజలకు సునామీ హెచ్చరికలు జారీ చేశారు. తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకు సురక్షిత ప్రాంతాల్లో, ఎత్తైన ప్రదేశాల్లోనే ఉండాలని అధికారులు పౌరులకు సూచించారు. జపాన్ ప్రపంచంలోనే అత్యంత ఎక్కువగా భూకంపాలు సంభవించే దేశాల్లో ఒకటి. సాధారణంగా ప్రతి సంవత్సరం దాదాపు 1,500 వరకు భూకంపాలు సంభవిస్తాయి.

## కాళేశ్వరం ఆలయ అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి భూమిపూజ



మొదటిపేజీ తరువాయి - చేశారు.అనంతరం మేడిగడ్డ బ్యారేజీకి చేరుకుని, ఎన్డీఎస్ఏ ఛైర్మన్ అనిల్ జైన్‌తో కలిసి బ్యారేజీని పరిశీలిస్తారు. ఇరిగేషన్ అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహిస్తారు. అక్కడి నుంచి కాటారం మండలం నస్తూరిపల్లికి వెళ్తారు. అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతారు. ఈ సభలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు భరోసా రెండో విడత నిధులను విడుదల చేస్తారు.

# శివాలయంలో వెల్లివిరిసిన అన్నదాతల దాతృత్వం

**- ఘనంగా విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం**





**పెన్‌పహాడ్,ఏప్రిల్20.అక్షర టైమ్స్:-** మండల కేంద్రంలోని శివాలయంలో సోమవారం నిర్వహించిన కాలభైరవ విగ్రహ ప్రతిష్టా మహోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ అన్నదాన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పెన్‌పహాడ్ గ్రామ వాస్తవ్యులు తూడి వెంకట రంగారెడ్డి, శివరాత్రి లక్ష్మీ శేఖర్ గారలు దాతలుగా వ్యవహరించి తమ ఉదారతను చాటుకున్నారు.విగ్రహ ప్రతిష్టాపనను పురస్కరించుకుని ఆలయానికి విచ్చేసిన భక్తులందరికీ దాతలు వెంకట రంగారెడ్డి, లక్ష్మీ శేఖర్ గారలు అత్యంత భక్తిశ్రద్ధలతో అన్నప్రసాద వితరణ చేశారు. వేలాది మంది భక్తులకు అన్నదాన సేవలు అందించిన దాతల సేవా గుణాన్ని గ్రామ ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేకంగా అభినందించారు.ఉదయం గణపతి పూజతో ప్రారంభమైన ఈ మహోత్సవం, శాస్త్రోక్తంగా జరిగిన కాలభైరవ విగ్రహ ప్రతిష్టాపన, శాంతి కళ్యాణంతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులందరూ అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

www.akshratimes.com

తెలుగు దినపత్రిక

అక్షర టైమ్స్

మా అక్షరం ప్రజల పక్షం

గ్రేటర్ హైదరాబాద్, ఈస్ట్ గోదావరి,
కాకినాడ జిల్లా, వెస్ట్ గోదావరి, ఏలూరు జిల్లా

# గణపవరంలో మిన్నంటిన 'చంద్రన్న' పుట్టినరోజు వేడుకలు





**కుక్కునూరు,ఏప్రిల్20.అక్షర టైమ్స్:-** ఏలూరు జిల్లా కుక్కునూరు మండలం గణపవరం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. తెలుగుదేశం పార్టీ శ్రేణులు, కూటమి నాయకులు ఈ వేడుకలను పండుగలా నిర్వహించారు. గణపవరం పంచాయతీ టీడీపీ అధ్యక్షులు గాడిద రాంబాబు ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు భారీ కేక్ కట్ చేసి చంద్రబాబు నాయుడుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ.. చంద్రబాబు నాయుడు విజన్ ఉన్న గొప్ప నాయకుడని కొనియాడారు. రాష్ట్ర అభివృద్ధిలో ఆయనకు సాటివచ్చే నాయకుడే లేరని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తోందని పేర్కొన్నారు. పుట్టినరోజు సంబరాల్లో భాగంగా కార్యకర్తలు, ప్రజలకు కేక్ మరియు మిఠాయిలు పంపిణీ చేసి తమ సంతోషాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు, భారీ సంఖ్యలో కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.

# పిజీఆర్ఎస్కు అర్జీలు ఒక్కరోజే జిల్లా వ్యాప్తంగా 368 వినతులు పోటెత్తాయి





**కాకినాడ,ఏప్రిల్20.అక్షర టైమ్స్:-**కాకినాడ కలెక్టరేట్లో సోమవారం నిర్వహించిన పిజీఆర్ఎస్కు అర్జీలు పోటెత్తాయి. జిల్లా వ్యాప్తంగా వచ్చిన ప్రజలతో కలెక్టరేట్ కిటకిటలాడింది. కలెక్టర్, జేసీ మొత్తం 368 అర్జీలను స్వీకరించారు. సమస్యల పరిష్కారం కోసం వాటిని వెంటనే సంబంధిత అధికారులకు పంపారు. జిల్లా స్థాయి అధికారులు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఉండి బాధితుల నుంచి వినతులు స్వీకరించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

# ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మెగా రక్తదాన శిబిరంలో పాల్గొన్న గోకవరం టిడిపి నాయకులు





**గోకవరం,ఏప్రిల్20.అక్షర టైమ్స్:-** ముఖ్యమంత్రి చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా రక్తదానం చేయండి -ప్రాణదాతలు కండి అని ఎమ్మెల్యే ,టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ ఇచ్చిన పిలుపుమేరకు జగ్గంపేటలో మెగా రక్తదానం శిబిరాన్ని విజయవంతం చేసిన టిడిపి నాయకులు. ఇందులో భాగంగా గోకవరం మండలం నుండి టిడిపి నాయకులు ఆధ్వర్యంలో తెలుగు తమ్ముడు అతిధిక సంఖ్యలో పాల్గొన్నారు. కృష్ణునిపాలెం, గోకవరం, తంటికొండ,గాదెలపాలెం ఇటులకాయలపల్లి ,అచ్చుతాపురం గుమ్మళ్ళ దొడ్డి, వెదురుపాక,రంప యర్రంపాలెం, గంగంపాలెం, తిరుమలయాపాలెం, కొత్తపల్లి ,కామరాజుపేట, మల్లవరం గ్రామాల నుండి స్వచ్ఛందంగా నాయకులు కార్యకర్తలు ఎన్టీఆర్ ట్రస్ట్ కు రక్తదానం చేశారు. రక్తదానంలో పాల్గొన్న నాయకులను కార్యకర్తలను ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కాకినాడ పార్లమెంటరీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఎంతో ఆప్యాయంగా పలకరించి , జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ రక్తదాన గుర్తింపు కార్డు, దానితో పాటుగా ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా రక్తదాన గుర్తింపు కార్డు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, కాకినాడ పార్లమెంటరీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ నాయకులను, కార్యకర్తలను అభినందించారు. గోకవరం మండలం నాయకులు పార్టీ కార్యక్రమాలలో ఎప్పుడూ ముందుంటారని ఎమ్మెల్యే అన్నారు.

# గ్రామసభ అనుమతి లేకుండా ఆదివాసీల భూములు తీసుకోరాదు

**- ఆదివాసీల భూములు చట్టవిరుద్ధంగా సేకరణకు సిద్ధమైన ప్రభుత్వ అధికారుల మీద క్రిమినల్ కేసు నమోదు చేయాలి**

**- ఆదివాసి సేన లీగల్ అడ్వైజర్ ఊయిక రవి**



**కుక్కునూరు,ఏప్రిల్20.అక్షర టైమ్స్:-** గ్రామసభ అనుమతి లేకుండా ఆదివాసీల దగ్గర నుంచి ప్రభుత్వం భూములను సేకరించరాదని చట్ట విరుద్ధంగా భూములు సేకరణకు సిద్ధమైన ప్రభుత్వ యంత్రాంగం మీద క్రిమినల్ కేసులు నమోదు చేయాలా చేయాలని ఆదివాసి సంఘాల లీగల్ అడ్వైజర్ ఊయిక రవి డిమాండ్ చేశారు. ఏలూరు జిల్లా కుకునూరు మండల పరిధిలోని దాచారం గోమ్ముగూడెం పంచాయతీలోనీ గుండు గూడెం అరవపల్లి గుండం బోరు నెమలి పేట ఊటబోరు రాయికుంట తదితర గ్రామాలకు సంబంధించినటువంటి ఆదివాసీలు గత తాత ముత్తాతల కాలం నుంచి సేద్యం చేస్తూ భూములలో సాగు చేస్తున్నారు ఇటీవల కొంతమంది వ్యక్తులు గిరిజనేతరూలు వచ్చి ఇవి మా భూములు అని అధికారులను తప్పుదోవ పట్టిస్తూ ల్యాండ్ టూ ల్యాండ్ ప్యాకేజ్ కి భూములకు పెట్టాలని ప్రయత్నం చేస్తున్నారని ఇటీవల చట్టవిరుద్ధంగా ఎటువంటి నోటీసులు లేకుండా గ్రామసభ అనుమతి లేకుండా కొంతమంది అధికారులు వచ్చి సర్వే చేస్తున్నారని ఇది చట్ట విరుద్ధమని ఇలాంటి కార్యక్రమాలు చేస్తే చూస్తూ ఊరుకోమని ఆదివాసి హక్కులకు భంగం కలిగించడమే అవుతుందని వారి యొక్క జీవనభృతికి విఘాతం కలుగుతుందని ఇటువంటి అధికారుల మీద ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మరియు కేసులు వెంటనే నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో పీసా గ్రామసభ అనుమతి తప్పనిసరి అని ఉన్న వాటిని మొత్తం బేకాతరు చేస్తున్నారని ప్రభుత్వ యంత్రాంగం కూడా గుర్తు చేసుకోవాలని షెడ్యూలు భాగంలో పనిచేస్తున్నారని కనీస అవగాహన ఉండాలని వారు అన్నారు. వందల ఎకరాలను ప్రభుత్వ భూములను రకరకాల రాజకీయ నాయకులు పెద్దలకు ప్యాకేజీ కింద పెట్టి కోట్ల కుంభకోణం జరిగిందని కానీ ఇది ఏజెన్సీ ప్రాంతం కనీస హక్కులు లేకున్నా కూడా హక్కులు కల్పించి ప్యాకేజీలు పెట్టి కోట్ల కుంభకోణం చేసి ఉన్నారని దీనిమీద సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని పెద్ద ఎత్తున డిమాండ్ చేశారు. దాచారం గొమ్ముగూడెం పంచాయతీలలో వేల ఎకరాలు ప్రభుత్వ భూములను చట్టవిరుద్ధంగా రాజకీయ నాయకులు ప్రభుత్వ యంత్రాంగం కలిసి పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని భూములు సేకరించే విషయంలో షెడ్యూల్ ప్రాంత చట్టాలను కూడా పరిగణలోకి తీసుకున్న తర్వాతే భూమి సేకరణ జరగాలని చట్టం చాలా స్పష్టంగా పేర్కొన్నప్పటికీ వాటిని ఎవరూ పట్టించుకోవడంలేదని వారు ఆరోపించారు. ఇట్టి విషయం మీద అవసరమైతే ప్రభుత్వ అధికారుల మీద ప్రైవేట్ కంప్లైంట్ ద్వారా క్రిమినల్ కేసులు కచ్చితంగా నమోదు చేస్తామని వారు అన్నారు.అలాగే ఇసుక సొసైటీల విషయంలో కూడా అసలైన లబ్ధిదారులకు జీవనోపాధి దక్కడం లేదని పేరుకే గిరిజన సొసైటీలను పెత్తనం మొత్తం బడా బాబులది అని కొన్ని కోట్ల ఏజెన్సీ సంపద స్థానిక ఆదివాసీలకు దక్కకుండా మైదాన ప్రాంతాలకు వెళ్ళిపోతుందని ఇక్కడ పూర్తి హక్కులు ఆదివాసీలకు మాత్రమే దాఖలు చేయబడిన అని కానీ రకరకాల పేరుతోటి మైదాన ప్రాంతాలకు సంపద వెళ్లిపోతుందని వారు దుయ్యబట్టారు. ఇప్పటికైనా అక్రమంగా అక్రమ ఇసుక స్థూలకాలు నిర్వహణ నిలుపుదల చేయాలని స్థానిక ఆదివాసీలకు మాత్రమే అవకాశం కల్పించి జీవనోపాధి కల్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సోడే చుక్కమ్మ,మరియు ఎంపీటీసీ సోడే సాధు, పిసా కమిటీ సభ్యులు సోడే వెంకటేష్, సోడే చంద్రయ్య,అలాగే నాయకులు మడివి రమేష్ వరుస శివ పృథ్వి మాజీ సర్పంచులు వర్ష నాగేశ్వరరావు ఆదివాసి సేన నాయకులు వగ్గేల వెంకటేశ్వర్లు సోందెం సుమన్ బాబు కురసం రమేష్ తాటి ప్రవీణ్ గ్రామస్తులు పెద్దలు యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నాయకత్వ లక్షణాలు పెంపొందించడమే లక్ష్యంగా మనం పని చేయాలి

**- మానవ హక్కుల ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ బోడ్డపాటి దాసు**





**గోకవరం,ఏప్రిల్20.అక్షర టైమ్స్:-** ప్రతి ఒక్కరూ మానవ హక్కుల పరిరక్షణతో పాటు లీడర్షిప్ క్వాలిటీస్ నాయకత్వ లక్షణాలు పెంపొందించుకుంటూ ఎదగాలని మానవ హక్కుల ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ బొడ్డపాటి దాస్ పిలుపునిచ్చారని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మానవ హక్కుల ఫౌండేషన్ అధ్యక్షులు బత్తిన రామకృష్ణ గోకవరంలో మీడియకి ఒక ప్రకటన విడుదల చేసారు.తెలిపారు. శని, ఆదివారాల రెండు రోజులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని మానవ హక్కుల ఫౌండేషన్ క్రియశీలక సమావేశం అల్లూరి సీతారామరాజు పాడేరు జిల్లా అరకులో నిర్వహించారు ఈ శిక్షణా శిబిరాలకు జర్మని కి చెందిన ముగ్గురు ప్రతినిధుల బృందం హాజరై మానవ హక్కులపై అనేక మెళుకువలు నాయకత్వ లక్షణాలు ఈ క్రియ శీలక సభ్యుల సమావేశంలో శిక్షణ ఇచ్చారని బత్తిన రామకృష్ణ సోమవారం గోకవరం లోని మీడియాకి విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్రియాశీలక సమావేశానికి మానవ హక్కుల ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ బొడ్డపాటి దాస్ అధ్యక్షత వహించగా మానవ హక్కులు ఉల్లంఘన వాటిపై ఏ విధంగా ముందుకు వెళ్లాలి అనే దానిపై ఇష్టాగోష్టి చర్చ నిర్వహించారు. ముందుగా ముఖ్యఅతిథులను తూర్పుగోదావరి జిల్లా మానవ హక్కుల ఫౌండేషన్ అధ్యక్షులు బత్తిన రామకృష్ణ వేదిక పైకి సాదరంగా ఆహ్వానించగా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ప్రారంభ ఉపన్యాసం చేశారు. జర్మన్ దేశం నుంచి వచ్చిన త్రిసభ్య బృందం ఈ శిక్షణ తరగతుల్లో పలు మెలకువలు వివరించారు.ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ ఉమెన్స్ వింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎనుముల రుక్మిణి, నేషనల్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ సాంబేలు శాంతి బాయి, తెలంగాణ స్టేట్ కన్వీనర్ దాక్షయిని, విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు అమృతరావు, ప్రధాన కార్యదర్శి జబీర్ మహ్మద్,నేషనల్ యూత్ ప్రెసిడెంట్ కె. తిరుపతి రెడ్డి, ఎన్.టి.ఆర్.జిల్లా అధ్యక్షురాలు జి. అర్చన, జిల్లా కోఆర్డినేటర్ డి. రుక్మిణి, గుంటూరు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గురవయ్య, హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ స్టేట్ కోఆర్డినేటర్స్, హైదరాబాదు నుండి ద్రాక్షాయిని, దరియాబి, చైతన్య, పశ్చిమ గోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి జయమణి, సువర్ణ వేణి, యం. యస్. యస్. కుమారి, డాక్టర్ కె. అబ్రహం, కుమార్, ప్రకాశం జిల్లా ప్రెసిడెంట్ కొండలరావు, మేరీ, లలిత తెలుగు రాష్ట్రాల క్రియశీలక సభ్యులు హాజరయ్యారు.

# పేద ప్రజల అసైన్మెంట్ స్థలాలపై వేల లారీలతో గ్రావెల్ మట్టి ఇతర ప్రాంతాలకు తరలిపోతుంది

**- మండల తహసిల్దార్ కార్యాలయం వద్ద భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ విగ్రహాలకు వినతి పత్రాన్ని సమర్పిస్తూ బహిరంగ ఫిర్యాదు జనసేన నాయకులు మేకల కృష్ణ**





**శంఖవరం,ఏప్రిల్20.అక్షర టైమ్స్:-**అడవి పంది చేను తినేసి పోతే ఊర పంది చెవులు కోసినట్లుగా పేద ప్రజల అసైన్మెంట్ స్థలాలపై వేల లారీలతో గ్రావెల్ మట్టి ఇతర ప్రాంతాలకు తరలిపోతుందని సోమవారం శంఖవరం గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం లో మండల కేంద్రమైన శంకవరం స్థానిక మండల తహసిల్దార్ కార్యాలయం వద్ద భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ విగ్రహాలకు వినతి పత్రాన్ని సమర్పిస్తూ బహిరంగ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ, శంకవరం గ్రామంలో ప్రజలకు ఇప్పటికైనా స్వతంత్రం వచ్చిందా లేదా అని అనుమానంతో ఉన్నారని, శంకవరం గ్రామంలో సర్వేనెంబర్ 8/2 నందు 1989వ సంవత్సరంలో అసైన్మెంట్ నివాస స్థలాలను విషయమై ఈ ఏడాది జనవరి 22వ తారీఖున కాకినాడ జిల్లా కలెక్టర్ జిల్లా పోలీస్ అధికారి జిల్లా రెవెన్యూ డివిజన్ అధికారులకు పెద్దాపురం డివిజనల్ పోలీస్ అధికారులు సర్కిల్ ఇన్స్పెక్టర్ తహసిల్దార్ మరియు అన్నవరం సబ్ ఇన్స్పెక్టర్ లకు ఫిర్యాదు చేయగా ఫిర్యాదు పెండింగ్లో ఉండగా వీఆర్వోలు తిరుమలనీడి సీతారాం, కాపారపు వీరలక్ష్మి లకు పాకలు తొలగించే అధికారం ఎవరిచ్చారు అని ప్రశ్నించారు. ఆదివారం సెలవు దినం అని చూడకుండా ఉదయం ఎనిమిది గంటలకే అసైన్మెంట్ పట్టాల స్థలాలలో వేసిన పాకలను అత్యవసరంగా తొలగించారని బహిరంగంగా ఏ విధమైన అనుమతులు లేకుండా గ్రావెల్ మట్టి లారీలు ట్రాక్టర్లను అడ్డుకోలేదని ఇది వారి ఉద్యోగ నీతికి నిదర్శనమని మండి పడ్డారు. అంతేకాదు అను మతులు లేని పాకలను తొలగించే క్రమంలో ప్రజలు విచారించగా పెద్దాపురం రెవెన్యూ అధికారుల తొలగించమన్నారని విఆర్వోలు తిరుమలనీడి సీతారాం కాపరపు వీరలక్ష్మి తెలియజేయడం విడ్డూరమని వాపోయారు. పై తెలిపిన విషయాలపై జిల్లా అధికారులు సర్వేనెంబర్ 8/2 నందు గల అసైన్మెంట్ నివాసస్థల పట్టాలపై తగు బహిరంగ విచారణ జరిపించుటకు బహిరంగ ఫిర్యాదు చేయడం జరుగుతుందని అన్నారు. వీఆర్వోల అవినీతి పై తక్షణ విచారణ జరిపించి వారిపై చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఉద్యమ నేత గ్రామ జనసేన పార్టీ నాయకులు మేకల కృష్ణ, బొమ్మిడి చిట్టిబాబు, రేలంగి దొంగబాబు, సర్వే నెంబర్ 8/2 అసైన్మెంట్ పట్టాల బాధితులు ఆకుల వెంకట రాజరత్నం, కీర్తి రాజేశ్వరి, మాన్యం చిలకమ్మా, ఎం. నాగమణి, కోన సత్యనారాయణ, జట్ల నూకరాజు, ఆకుల సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

## నెల్లిపూడి గ్రామం లో పోషణ పక్వాడ కార్యక్రమం





**శంఖవరం,ఏప్రిల్20.అక్షర టైమ్స్:–** శంఖవరం సిడిపిఓ పర్వత వెంకటలక్ష్మి ఆదేశాల మేరకు 8వ పోషణ పక్వాడ ఏప్రిల్ 9వ తేదీ నుండి 23వ తేదీ వరకు జరుగుతుంది. దీనిలో భాగంగా ఈ రోజు కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం నెల్లిపూడి గ్రామంలో గర్భవతులకు మరియు బాలింతలకు ఆహారం మరియు సంరక్షణ, ,గర్భధారణ సమయంలో తీసుకోవలసిన పోషకాహారం, బిడ్డ పుట్టిన వెంటనే ముర్రిపాలు పట్టించటం, ఆరు నెలల నిండే వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వటం,ఆరు నెలలు నిండిన తర్వాత అదనపు ఆహారాన్ని ఇస్తూ తల్లిపాలు కొనసాగించడం, అదేవిధంగా పిల్లల్లో సున్నా నుండి రెండు సంవత్సరాలు లో ఎక్కువగా మెదడు అభివృద్ధి చెందుతుంది. కాబట్టి ఆరోగ్యకరమైన డిజిటల్ అవలవాట్లపై అవగాహన, మరియు సమాజంలో నో స్క్రీన్ అవర్ అనగా పిల్లలకు మొబైల్ ఫోన్లు అలవాటు చేయకూడదని దానివల్ల మెదడు అభివృద్ధి కుంటుపడు తుందని మొబైల్ అలవాటు లేకుండా కుటుంబ సభ్యులతో ఆట సమయం మరియు కార్యక్రమాలు నిర్వహణ, కుటుంబ సభ్యులతో తాతయ్య నాన్నమ్మ అమ్మమ్మ వాళ్లతో సమయాన్ని గడపడం, తోటి పిల్లలతో ఆటలు, శారీరక వ్యాయామాలు, క్రీడలు, యోగ లాంటివి అలవాటు చేసినట్లయితే వారి మెదడు వికసిస్తుందని పిల్లలందరినీ స్క్రీన్ నుండి దూరంగా ఉంచాలని అదేవిధంగా జంక్ ఫుడ్ అలవాటు చేయకూడదని వాటి వల్ల కిడ్నీలు, మధుమేహం, ఒబెసిటీ,జీర్ణక్రియ సక్రమంగా లేకపోవడం, క్యాన్సర్ వంటి వ్యాధులు వస్తాయని కాబట్టి పిల్లలకు ఇంటిలో తయారుచేసిన ఆహారము స్నాక్స్ పళ్ళు వంటివి అలవాటు చేయా లని వేసవి లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు పోషకాహారం గురించి,ఉప్పు, పంచదార నూనె వాడకం తగ్గించాలని సెక్టార్ సూపర్వైజర్ బీవీ రజని అందరికీ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు తల్లితండ్రులు పాల్గొన్నారు.

## సూర్యోదయ సంస్థ సభ్యులు డాక్టర్ ఆర్ రామ్మోహన రావు సన్మానం



**శంకవరం,ఏప్రిల్20.అక్షర టైమ్స్:–** కాకినాడ జిల్లా సూర్యోదయ సంస్థ సభ్యులు అన్నవరం సత్యదేవ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ అయినటువంటి డాక్టర్ ఆర్ రామ్మోహన్ రావు మర్యాదపూర్వకంగా కలిసి వారికి డాక్టర్ రావడం సంతోషించి వారికి అభినందనలు తెలియజేసి సాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో సూర్యోదయ సంస్థ సభ్యులు సెక్రెటరీ రొంగల అర్జున్ జి. ఆదినారాయణ ఇంగ్లీష్ లెక్చరర్ జే. సత్యనారాయణ, లోవరాజు, సతీష్, వర్మ, శివ, సాయి,అద్దరిపేట శ్రీను, తదితరులు పాల్గొని అభినందనలు తెలియజేశారు.

## శంకవరం గ్రామ ప్రత్యేక అధికారి పడాల వెంకటలక్ష్మి ను మర్యాద పూర్వకంగా కలిసిన మేకల కృష్ణ




**శంఖవరం,ఏప్రిల్20.అక్షర టైమ్స్:–**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం లో మండల కేంద్రమైన శంఖవరం గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారిగా నియమితులైన శంఖవరం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ పర్వత వెంకటలక్ష్మిని కాకినాడ జిల్లా టెలి కమ్యూనికేషన్ సలహా మండలి సభ్యులు గ్రామ జనసేన నేత మేకల కృష్ణ, బొమ్మిడి చిట్టిబాబు తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జనసేన నేత మేకల కృష్ణ మాట్లాడుతూ, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారుల పరిపాలనలో గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని పంచాయితీలలో అవినీతికి తావు లేకుండా పల్లె గ్రామాలను తీర్చిదిద్దాలని కోరారు.ద

## నకిలీ కుల ధృవీకరణ పత్రాలతో మోసం - మహిళ అరెస్ట్ రిమాండ్



**కుషాయిగూడ,ఏప్రిల్20.అక్షర టైమ్స్:–**కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో నకిలీ కుల ధృవీకరణ పత్రాలు సృష్టించి ప్రభుత్వాన్ని మోసం చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. కాప్రా మండల తహసీల్దార్ సుచరిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.పోలీసుల దర్యాప్తులో నారాయణ గోపికృష్ణ అనురాధ (42), కూరగాయల వ్యాపారిణి, న్యూ బోయిగూడ నివాసి అని గుర్తించారు. ఆమె తప్పుడు కుల ధృవీకరణ పత్రాలు సమర్పించి షెడ్యూల్డ్ కులం (మాల)కు చెందినట్లుగా చూపిస్తూ ధృవీకరణ పత్రాన్ని పొందినట్లు తేలింది. ఇందుకోసం తప్పుడు చిరునామాతో ఆధార్ కార్డు, విద్యుత్ బిల్లు వంటి పత్రాలను సృష్టించి మీ సేవ కేంద్రం ద్వారా కాప్రా తహసీల్దార్ కార్యాలయం నుండి కుల ధృవీకరణ పత్రాన్ని అక్రమంగా పొందినట్లు పోలీసులు వెల్లడించారు.ఈ ధృవీకరణ పత్రాన్ని ఆమె మరో కేసులో ఉపయోగించినట్లు కూడా గుర్తించారు. ప్రభుత్వ అధికారులను మోసం చేసిన ఈ ఘటనపై కుషాయిగూడ పోలీసులు నిందితురాలిని అరెస్ట్ చేసి న్యాయమూర్తి ముందు హాజరుపరచగా, ఆమెను రిమాండ్‌కు పంపించారు.

## రైతు సేవే లక్ష్యం... అన్నదానంతో అండగా టీఆర్‌పీఎస్



**మేడ్చల్ మల్కాజ్గిరి, ఏప్రిల్20.అక్షర టైమ్స్:–**మేడ్చల్మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద తెలంగాణ రైతు పరిరక్షణ సమితి (టీఆర్‌పీఎస్) ఆధ్వర్యంలో 20వ విడత అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంస్థ అధ్యక్షురాలు ఇంద్రపాల భవాని నాయకత్వం వహించి, స్వయంగా ఏర్పాట్లను పర్యవేక్షించారు.ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో వచ్చిన రైతులు, కూలీలు, వివిధ సమస్యలతో కార్యాలయానికి వచ్చిన ప్రజలకు సాత్విక భోజనాన్ని వడ్డించారు. అన్నదానంలో భాగంగా అన్నం, పప్పు, కూర, చట్నీతో పాటు తాగునీరు, మజ్జిగను కూడా అందించారు. సేవాభావంతో వాలంటీర్లు స్వయంగా భోజనం వడ్డిస్తూ, ప్రతి ఒక్కరినీ గౌరవంగా ఆహ్వానించడం ప్రత్యేకంగా ఆకట్టుకుంది.ఈ సందర్భంగా ఇంద్రపాల భవాని మాట్లాడుతూ, భారతరత్న డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ స్ఫూర్తితో రైతు సంక్షేమమే తమ లక్ష్యమని తెలిపారు. గత 20 వారాలుగా నిరంతరంగా ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ, జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వచ్చే పేద రైతులు, కూలీలకు అండగా నిలుస్తున్నామని చెప్పారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం పోరాటం కొనసాగిస్తూనే, ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తరించనున్నామని స్పష్టం చేశారు. అన్నదాన కార్యక్రమం విజయవంతం కావడంలో దాతల సహకారం కీలకమని పేర్కొంటూ, వారికి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా సేవా కార్యక్రమాలకు మద్దతు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు ఇంద్రపాల సత్యనారాయణ, దావత్ అరుణ్ కుమార్, అంబాల మల్లేష్, అలాగే ఇతర టీఆర్‌పీఎస్ కార్యకర్తలు, వాలంటీర్లు చురుకుగా పాల్గొని సేవలు అందించారు.

## చంద్రబాబు జన్మదిన సందర్భంగా కొండబాబు ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం





**కాకినాడ,ఏప్రిల్20.అక్షర టైమ్స్:–**ప్రజాసేవకే అంకితమైన నాయకుడు ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో ఆంధ్ర రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు అమలవుతున్నాయని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76 వ జన్మదిన వేడుకలు కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నిర్వహించిన కార్యక్రమంలో శాసనసభ్యులు వనమాడి కొండబాబు, శాసనమండలి సభ్యులు పేరాబత్తుల రాజశేఖర్ తో కలిసి మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ముందుగా స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం భారీ కట్ చేసి తెలుగుదేశం పార్టీ శ్రేణులకు అందజేశారు. తెలుగుదేశం పార్టీ శ్రేణులు సుమారు 120 మంది రెడ్ క్రాస్ సంస్థ మరియు రోటరీ క్లబ్ సంస్థకు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ పాలనలో అనాథగా మారిన రాష్ట్రాన్ని, కూటమి ప్రభుత్వంలో తిరిగి గాడిలో పెట్టిన నేత చంద్రబాబు అని, ప్రజలకు సంక్షేమ పథకాలు అభివృద్ధి ఫలాలు సమపాళ్లలో అందిస్తూ ప్రజా రంజిక పాలన సాగిస్తున్నారని, రాష్ట్రంలో పటిష్టమైన వ్యవస్థ ఏర్పడాలన్న, రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలన్న చంద్రబాబు వంటి దృఢమైన నేతతోనే సాధ్యమని, సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అన్న ఎన్టీఆర్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్తూ నవ్యాంధ్ర అభివృద్ధి, పేద ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని, పేదల అభ్యున్నతి సంక్షేమం కోసం నిరంతరం తపించచే వ్యక్తి చంద్రబాబు అని, భగవంతుడు ఆయనకు ఆయురారోగ్యాలు అందించి, భవిష్యత్తులో ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపే శక్తినివ్వాలిని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు గారి జన్మదిన పురస్కరించుకొని నేడు తెలుగుదేశం పార్టీ శ్రేణులు సుమారు 120 తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు రక్తదానం చేయడం గర్వకారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సంస్థ ప్రతినిధులు వైడి రామారావు, నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, మాజీ మేయర్ సుంకర పావని తిరుమల కుమార్, వనమాడి మోహన్ వర్మ, తుమ్మల రమేష్, గ్రంధి నారాయణరావు, బచ్చు శేఖర్, పలివెల రవి అనంత కుమార్, గదుల సాయిబాబా, ఎస్కె రహీం, తుమ్మల సునీత, బోనెపల్లి శ్రీనివాస్, ఎం.ఏ తాజుద్దీన్, పల్లా సురేష్, చింతా పేర్రాజు, అంబటి చిన్న, గాది శివరామకృష్ణ, సికోటి అప్పలకొండ, ఎం.డి అన్సర్, కోపనాతి నాగ కుమారి, కొల్లు కుమారి, వడిసెల దాలమ్మ, మూగు చిన్ని, గెడ్డం పూర్ణచంద్రశేఖర్, పాలిక నాని, పినపోతూ జీవరత్నం, ఓలేటి పాండురంగడు, చొక్కా నానాజీ, అల్లం రాజు, పట్టా ధనలక్ష్మి, ఆదం సతీష్, రమణ, ఎల్వే శ్రీనివాస్, రోటరీ క్లబ్ మరియు రెడ్ క్రాస్ సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం పరితపించే నాయకుడు చంద్రబాబు నాయుడు

– శాసనసభ్యులు వనమాడి కొండబాబు







**కాకినాడ,ఏప్రిల్20.అక్షర టైమ్స్:–** నిరంతరం రాష్ట్ర అభివృద్ధి కోసం పరితపించే నాయకుడు చంద్రబాబు నాయుడు ని, నిత్యం రాష్ట్రం, ప్రజలు, అభివృద్ధి, సంక్షేమం, కోసం పని చేసే నిరంతర శ్రామికుడని చంద్రబాబు అని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76 వ జన్మదిన సందర్భంగా కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు ఆధ్వర్యంలో కాకినాడ నగరం నందు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ వద్ద నందమూరి బసవతారక రామారావు బస్సు షెల్టర్ నందు పేదలకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఎన్ఆర్ఐ నీలపల్లి కామరాజు ఆర్థిక సహకారంతో గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ కు 140 ఫ్యాన్లను కొండబాబు చేతుల మీదుగా సూపఇంటెండెంట్ డాక్టర్ లావణ్య కు అందజేశారు. అనంతరం సాయి రాఘవేంద్ర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, గాంధీనగర్ నందు డాక్టర్ కొండమూరి సత్యనారాయణ గారి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించి పేదలకు ఉచితంగా మందులు అందజేశారు.అనంతరం ఆనంద నిలయం నందు అనాథ పిల్లలకు దుప్పట్లు, టవల్స్, స్వీట్లు, అందజేశారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ నిరంతరం రాష్ట్ర అభివృద్ధి కోసం పరితపించే నాయకుల్లో చంద్రబాబు నాయుడు మొదటి వరుసలో ఉంటారని, అను నిత్యం రాష్ట్రం, ప్రజలు, అభివృద్ధి, సంక్షేమం, కోసం పని చేసే నిరంతర శ్రామికుడని చంద్రబాబు నాయుడు లాంటి నాయకులు రాజకీయాలలో అతి తక్కువ మంది ఉంటారని, నీతి నిజాయితితో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని ఆకాంక్షతో చంద్రబాబు పనిచేస్తురని అన్నారు. చంద్రబాబు నాయుడు జన్మదినోత్సవం అంటే తెలుగు వారందరికీ పండుగ రోజు అన్నారు. ఈ కార్యక్రమంలో బంగారు సత్యనారాయణ, గుజ్జు లక్ష్మణరావు, నల్లూరి తులసి శ్రీనివాసరావు, మల్లాడి గంగాధరం, మల్లాడి ఏడుకొండలు, పాలిక సూర్య, కొనడా ప్రకాష్, పొంగా బుజ్జి, కోడూరి పెద్ద, పిర్ల లక్ష్మీ ప్రసన్న, రెడ్డనాశీ సత్తిబాబు, గుమ్మల్ల వెంకటేశ్వరరావు, ముత్యాల రాణి, గుత్తుల రమణ, ఎరిపిల్లి రాము, పసుపులేటి వెంకటేశ్వరరావు, గోపిశెట్టి బూరయ్య, వాసంశెట్టి చిట్టప్ప, నులుకుర్తి మోహన్, అమలకంటి బలరాం, మల్లిపూడి కుమార్, దేవు జయలక్ష్మి, బుంగ నాగరాజు, బత్తుల భవాని, మూగు రాజు, సంఘాని నాగూర్, అరదాడి శివ, అంగాడి దుర్గారావు, చొక్కా గిరి, చింతపల్లి తాతారావు, గొరుసు వెంకట దుర్గారావు, తెప్పల రామలింగేశ్వరరావు, తిప్పాని విజయ్, తాడి శ్రీను, సంఘాని నాగూర్, మిస్సంశెట్టి బాబ్జి, జొన్నాడ వెంకటరమణ, నేలకాయల సన్నీ, మైలుపల్లి విద్యాసాగర్, బుల్లోజు ఉమామహేశ్వరరావు, పిన్నమ్మ రెడ్డి బుజ్జి, తదితరులు పాల్గొన్నారు.

## శంఖవరంలో ఘనంగా చిన్నారుల కోలాటం గజ్జె పూజ







**శంఖవరం,ఏప్రిల్20.అక్షర టైమ్స్:–**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం లో మండల కేంద్రం శంఖవరంలోని శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి సన్నిధిలో శనివారం చిన్నారుల కోలాటం గజ్జె పూజ ఘనంగా జరిగింది. తొలుతగా పల్లపు వీధి రామాలయం లో అర్చకులు చదువుల సాయికుమార్ శర్మ కోలాటం నేర్చుకున్న చిన్నారులచే పూజలు నిర్వహించి, గ్రామోత్సవం చేసుకుంటూ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం వద్దకు చేరుకున్నారు. ఆలయ ఆవరణలో సాయంత్రం ఆరు గంటల నుండి పల్లపు వీధి రామాలయం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో రాజమండ్రి సమీపంలోని గౌరీపట్నం గ్రామానికి చెందిన గురువు ఆంద్రు సురేష్ బాబు, వెల్దుర్తి గ్రామానికి చెందిన గురువు సూర్నిడి విష్ణు పల్లపు వీధి చిన్నారులచే కోలాటం గజ్జె పూజను శాస్త్రోక్తంగా సనాతన ధర్మ ప్రకారం నిర్వహించి, శంఖవరం గ్రామంలో మొట్ట మొదటిగా చిన్నారులు కోలాటం ప్రదర్శించారు. ఈ సందర్భంగా కోలాటం గురువు ఆంద్రు సురేష్ బాబు మాట్లాడుతూ కనుమరుగవు తున్న కోలాట విద్యను వెలుగులోకి తీసుకువచ్చి, తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో దాసా సాహిత్య ప్రాజెక్ట్ ద్వారా18 సంవత్సరాలుగా ఖమ్మం, తూర్పు, పశ్చిమ, కర్ణాటక, వైజాగ్, ఒరిస్సా ప్రాంతాలలో మొత్తం 290 కోలాటం బృందాలను తయారు చేశామన్నారు. శంఖవరం గ్రామంలో నూతనంగా ఏర్పడిన కోలాటం బృందం 291వది అని సురేష్ బాబు పేర్కొన్నారు. చిన్నారులు ప్రదర్శించిన కోలాటం తిలకించేందుకు టిడిపి రాష్ట్ర కార్యదర్శి పర్వత సురేష్, మాజీ ఎమ్మెల్యే పర్వత ప్రసాద్, లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ పర్వత జానకి దేవి అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని కోలాటం గురువులు సురేష్ బాబు, విష్ణు లను ఘనంగా సత్కరించి, కోలాటం ప్రదర్శించిన చిన్నారులను అభినందించారు. శ్రీ వెంకట రామ కోలాట భజన మండలి నిర్వహించిన కోలాట గజ్జె పూజా కార్యక్రమం పల్లపు వీధి రామాలయం కమిటీ మరియు గ్రామ పెద్దలు, ప్రజల సహాయ సహకారాలతో నిర్వహించారు. కోలాటం బృందం శిక్షణకు గజ్జె పూజకు ఆద్యంతం కృషిచేసిన సకిరెడ్డి గోవిందరావు ను గ్రామస్తులు అభినందించారు.ఈ కార్యక్రమంలో దాసరి లోవరాజు, కుర్రే వెంకటేశ్వరరావు, బైరా శ్రీరామ్మూర్తి, బైరా రాంబాబు, ప్రగడ గోవింద్, గోలి శ్రీను, మేకల కృష్ణ, కందా శివ, కందా గోవింద్, రేలంగి సముద్రుడు, బాబ్జి, బైరా రామారావు, అడపా దొంగయ్య, నాగరాజు, పిల్లా సతీష్, మరోతు తాతాజీ, వేమన కృష్ణ, పల్లపు వీధి యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హబ్సిగూడ స్ట్రీట్ నంబర్ 8 లో చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

– ముఖ్యఅతిథి గా విచ్చేసిన మందుముల పరమేశ్వర్ రెడ్డి

– చలివేంద్రం ని ఏర్పాటు చేసిన హబ్సిగూడ డివిజన్ ఇంద్ర ఆర్కేడ్ అపార్ట్మెంట్ అసోసియేషన్





**ఉప్పల్,ఏప్రిల్20.అక్షర టైమ్స్:–** మేడ్చల్ మల్కాజ్గిరి, ఉప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇంద్ర ఆర్కేడ్ అపార్ట్మెంట్ అసోసియేషన్ వేసవిలో దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం ఆభినందయమని పరమేశ్వర్ రెడ్డి అన్నారుఉప్పల్ నియోజకవర్గం హబ్సిగూడ డివిజన్ స్ట్రీట్ నెంబర్ 8 –హబ్సిగూడ ప్రధాన రహదారిలో ఏర్పాటు చేసిన చలివేంద్రం ని పరమేశ్వర్ రెడ్డి ప్రారంచారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ముందుకు వచ్చిన ఇంద్ర ఆర్కేడ్ అపార్ట్మెంట్ అసోసియేషన్ సభ్యులను అభినందిస్తున్నట్లు చెప్పారు.చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయమని అన్నారు. హబ్సిగూడ;ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారుఈ కార్యక్రమంలో ఇంద్ర ఆర్కేడ్ అపార్ట్మెంట్ అసోసియేషన్ అధ్యక్షురాలు వాసవి , సెక్రటరీ మమత ,ట్రెజరర్ శిల్పా ,కమిటీ మెంబర్స్ పద్మజ ,ఫ్రాంక్లిన్, సందీప్, సుమతి,ఎం.జగన్ మోహన్ రెడ్డి,జయశ్రీ,వాణి,హరిహర వర్మ, ఆంజనేయులు,సీమ,మల్లారెడ్డి,దామోదర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు డిసిసి వైస్ ప్రెసిడెంట్ సుధాకర్ రెడ్డి ,ఎక్స్ ఫ్లోర్ లీడర్ కంది ఆగి రెడ్డి ,డిస్ట్రిక్ట్ ఎక్స్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కంది శ్రవణ్ రెడ్డి ,జిల్లా ఎస్టీ సెల్ చైర్మన్ గణేష్ నాయక్ ,మురళి ముదిరాజ్,రాజు నాయక్,గుండు రాజు,కిషన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## చర్లపల్లిలో ఘనంగా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు





**చర్లపల్లి,ఏప్రిల్20.అక్షర టైమ్స్:–**తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదినాన్ని పురస్కరించుకొని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా చర్లపల్లి డివిజన్ పరిధిలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. పెద్ద చర్లపల్లి చౌరస్తాలో జరిగిన ఈ కార్యక్రమానికి స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు.పార్టీ జిల్లా సీనియర్ నాయకులు, చర్లపల్లి పోటీ కార్పొరేటర్ రుద్రగోని రాంచందర్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ప్రజలకు పండ్లు పంపిణీ చేస్తూ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధికి చేసిన కృషిని గుర్తుచేసుకుంటూ ఆయనకు దీర్ఘాయుష్షు కలగాలని ఆకాంక్షించారు.వేడుకల సందర్భంగా పార్టీ శ్రేణులు నినాదాలతో ప్రాంతాన్ని కదిలించగా, స్థానిక ప్రజలు కూడా కార్యక్రమంలో భాగస్వాములై అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాగిరి సత్యనారాయణ గౌడ్, నాధం గౌడ్, కె ప్రేమ్ గౌడ్, సత్యం యాదవ్, ఉతిష్ణ బాలకృష్ణ గౌడ్, బీరప్ప మల్లారెడ్డి, పరమేష్ గౌడ్, ఆటోగిరి జ్ఞానేశ్వర్, బార్కి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
ప్రకాశం, బాపట్ల, పల్నాడు జిల్లా

## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన సందర్భంగా అన్న క్యాంటీన్ నందు పేదలకు అన్నదాన కార్యక్రమం




**దర్శి,ఏప్రిల్20.అక్షర టైమ్స్:-** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ పుట్టినరోజు సందర్భంగా నారా భువనేశ్వరి రాష్ట్రం లోని అన్ని అన్న క్యాంటీన్లకు రూ.76 లక్షల విరాళం అందజేసిన సందర్భంగా దర్శి లో అన్న క్యాంటిన్ నందు పేదలకు అన్నదాన కార్యక్రమంను దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ కడియాల లలిత్ సాగర్ దంపతులు కలిసి ప్రారభించి... వారితో పాటు కలిసి భోజనం చేసినారు. వారితో పాటు మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావ, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి, కురిచేడు, ముండ్లమూరు, దొనకొండ మండలాల టిడిపి అధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, పిడతల నేమిలయ్య, కూరపాటి శ్రీను, మోడీ ఆంజనేయులు, దర్శి టౌన్ టిడిపి అధ్యక్షులు చిన్నా, మున్సిపల్ వైస్ ఛైర్మెన్లు తలారి కోటయ్య, గార్నిపూడి స్టివెన్, కౌన్సిలర్లు, నియోజకవర్గం లోని వివిద హోదాల్లో ఉన్న టిడిపి నాయకులు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో మన సత్తా చాటాలి

### డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి





**దర్శి,ఏప్రిల్20.అక్షర టైమ్స్:-**దర్శి నియోజకవర్గంలో పెద్ద ఎత్తున చంద్రబాబు జన్మదిన వేడుకలు దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఆధ్వర్యంలో సోమవారం పండుగ వాతావరణం లో జరిగాయి. ఊరూరా జండాలను ఎగుర వేసి చంద్రబాబు జన్మదిన సందర్భంగా కేకులు కట్ చేశారు. అన్నదానాలను ఏర్పాటు చేశారు. టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు పాల్గొన్నారు. అందులో భాగంగా... ముండ్లమూరు మండలం, ఉల్లగల్లు లో చంద్రబాబు జన్మదిన కేక్ కట్ చేశారు. అదేవిధంగా దర్శి పట్టణంలో గడియార స్తంభం సెంటర్లో పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, కూటమి నేతల ఆధ్వర్యంలో చంద్రబాబు జన్మదిన వేడుకలు జరిగాయి. ఈ వేడుకల్లో సందర్భంగా భారీ కేక్ కట్ చేసి అన్న క్యాంటిన్ లో అన్నదానం నిర్వహించారు. అదేవిధంగా దర్శి మండలం ఉయ్యాలవాడ గ్రామం లో చంద్రబాబు బర్త్ డే వేడుకలు ఘనంగా నిర్వహించి టిడిపి జెండా ఆవిష్కరించారు. దర్శి పట్టణం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు అసిస్ట్ సేవాసంస్థ సహాయ సహాకారం తో 150 మంది బాలికలకు సైకిళ్ళు పంపిణీ చేశారు. దర్శి ఎంపీడీఓ కార్యాలయం నందు డ్వాక్రా సంఘాల సహయకులకు స్మార్ట్ ఫోన్ లు పంపిణీ చేశారు. ఇలా అన్ని మండలాలలో గ్రామ, గ్రామాన చంద్రబాబు జన్మదిన వేడుకలు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ఆధ్వర్యంలో కన్నుల పండుగగా సాగాయి. ఈసందర్భంగా లక్ష్మీ మాట్లాడుతూ... బాబు వచ్చారు మనకు భరోసాని ఇచ్చారు పల్లెలు పట్టణాలు అభివృద్ధిలో వెలుగుతున్నాయి అని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు చిరునవ్వులు చిందిస్తున్నారు. పాలనలో చంద్రన్న వికాసం కనిపిస్తుంది. అభివృద్ధి అంటే మరోసారి చంద్రబాబు అని నిరూపించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 20 ఏళ్ల కాలంలో అభివృద్ధి సంక్షేమం ఆంధ్ర రాష్ట్రంలో పరుగులు తీస్తుంది. అమరావతికి ఊపిరి పోశారు. అమరావతిని చట్టబద్ధత చేసి వేలకోట్లతో అభివృద్ధి చక చకా సాగుతుంది. పోలవరాన్ని ముందుకు తీసుకు వెళుతున్నారు. వెలుగొండకు ప్రాణం పోశారు. ప్రకాశం జిల్లా కు జీవనాడిగా మార్చారు. ఏఐ, గూగుల్ వంటి టెక్నాలజీ రంగాలను తిరిగి ఆంధ్ర రాష్ట్రానికి రప్పించగలిగారు. సాంకేతికతతో మౌలిక సదుపాయాలు విద్య, వైద్యం వంటి రంగాలపై దృష్టి సారించారు. ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూ ప్రతి ఇంట్లో కూటమి ప్రభుత్వ ఫలాలు అందాలని, ప్రతి ఒక్కరికి చేరాలని 75 సంవత్సరాలు జన్మదినం జరుపుకొని మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నవ యువకునివ్వలే ఆంధ్ర రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా తీర్చిదిద్దే దిశగా అడుగులు వేస్తున్నారు.

నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు పెంచే విధంగా ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళుతున్నారు. మెగా డీఎస్సీ ని ప్రకటించారు. రైతులకు రైతు భరోసా ఇచ్చారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించారు. మహిళలకు అన్నవలె అండగా నిలిచారు. ప్రతి మహిళకు భరోసానిచ్చే విధంగా ఉచిత బస్ ప్రయాణం అందించారు. డ్వాక్రా గ్రూపుల ను పటిష్టం చేసి మహిళల సాధికారిక కృషి చేశారు. పార్లమెంట్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెడితే చంద్రబాబు ముందుండి అండగా నిలిచి, మహిళల సాధికారికతకు అండగా నిలబడ్డారు. మహిళల అభివృద్ధితోనే రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందని నమ్మిన వ్యక్తి చంద్రబాబు నాయుడు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు 20 నెలల కూటమిపాలనలో ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి రాష్ట్రంగా తీర్చిదిద్దగలుగుతున్నారు. అదే స్ఫూర్తితో చంద్రబాబు నాయకత్వాన్ని బలపరుస్తూ రానున్న మరికొన్ని సంవత్సరాలు చంద్రబాబు నాయకత్వం మనకు ఉండాలని కోరుకుంటూ ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఇంటికి చంద్రన్న ఫలాలు అందేందుకు ప్రతి ఒక్కరం నడుం బిగించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆనాడు ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అన్న నినాదంతో కూడు, గుడ్డ అందరికీ అందాలన్న లక్ష్యంతో ఏర్పడ్డ తెలుగుదేశం పార్టీని నిలబెట్టి మనకు అండగా నిలబడి అందరికీ భరోసాగా ధైర్యాన్ని ఇచ్చిన చంద్రబాబు నాయకత్వం మనందరికీ అండదండగా భావించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆయన నాయకత్వాన్ని బలపరుస్తూ మరిన్ని జన్మదినాలు ఆయన జరుపుకోవాలని కోరుకుంటూ దర్శి నియోజకవర్గంలో అభివృద్ధి చేసే బాధ్యత నేను తీసుకుంటానని చంద్రబాబు ని స్ఫూర్తిగా తీసుకొని ప్రజలకు మేలు చేసే లక్ష్యంగా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా, అభివృద్ధి నియోజకవర్గంగా మార్చడమే లక్ష్యంగా దర్శిలో తెలుగుదేశం జెండా ఎగురవేసే దిశగా వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మన సత్తా చాటాలని డాక్టర్ లక్ష్మీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి, కురిచేడు, ముండ్లమూరు, దొనకొండ మండలాల టిడిపి అధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, పిడతల నేమిలయ్య, కూరపాటి శ్రీను, మోడీ ఆంజనేయులు, దర్శి టౌన్ టిడిపి అధ్యక్షులు చిన్నా, ముండ్లమూరు మండల జనసేన అధ్యక్షులు తోట రామారావు, దర్శి జనసేన అధ్యక్షురాలు పుప్పాల భూలక్ష్మి, ఒంగోలు పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షులు కాట్రాజు నాగరాజు, టిడిపి మహిళా నాయకురాలు శోభరాణి, గ్రామ పార్టీ అధ్యక్షులు నియోజకవర్గం లోని వివిద హోదాల్లో ఉన్న టిడిపి నాయకులు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మాధవరం గ్రామం అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా పోషణ పక్వాడ్ కార్యక్రమం



**దర్శి,ఏప్రిల్20.అక్షర టైమ్స్:-** దర్శి ప్రాజెక్టు, తాళ్లూరు మండలం, తాళ్లూరు సెక్టార్ పరిధిలో గల మాధవరం గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రంలో సోమవారం సెక్టార్ సూపర్వైజర్ బి. సునీత ఆధ్వర్యంలో పోషణ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి అంగన్వాడి సెంటర్ పరిధిలో గల గర్భిణీ స్త్రీలు, బాలింతలు మరియు తల్లులను పిలిపించి అవగాహన కార్యక్రమం నిర్వహించటం జరిగినది. ఇందులో భాగంగా ఈ కార్యక్రమానికి వచ్చిన తల్లులకు జంక్ ఫుడ్ మీద వివరించడం జరిగినది. చిన్నపిల్లలకు డాలీలు, కురుకురేలు వంటి చిరు తిండిని పిల్లలకు పెట్టవద్దని వివరించడం జరిగినది. చిన్నపిల్లలకు సెల్ ఫోన్లు ఇవ్వకూడదని తెలిపారు. తల్లులు, పిల్లలకు బయటి వాతావరణము, బయటి గాలి, ఆటపాటలు అలవాటు చేయాలని వివరించారు. అంగన్వాడీ కేంద్రంలో ఏడు నెలల నుంచి మూడు సంవత్సరాల లోపు పిల్లలకు అనుబంధ పోషకాహారము పంపిణీ చేయడం జరుగుతుందని, ప్రతి ఒక్క తల్లి ఆ అనుబంధ పోషకాహారము తీసుకుని వెళ్లి తమ పిల్లలకు తినిపించవలెనని వివరించారు. ఈ పౌష్టికాహారం తినిపించడం వలన పిల్లల ఎదుగుదల బాగుంటుందని తెలిపారు. ప్రతి ఒక్క గర్భిణీ స్త్రీ ప్రాథమిక వైద్యశాలకు వెళ్లి పరీక్షలు చేయించుకుని క్రమం తప్పకుండా మందులు వాడవలెనని వివరించారు. అంగన్వాడీ పరిధిలోగల తల్లులు మూడు నుండి ఆరు సంవత్సరముల లోపు పిల్లలను పూర్వ ప్రాథమిక విద్య కొరకు తప్పనిసరిగా అంగన్వాడీ కేంద్రమునకు పంపించవలెను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్ రిబ్కా, అంగన్వాడి పరిధిలో గల గర్భిణీ స్త్రీలు, బాలింతలు మరియు తల్లులు పాల్గొన్నారు.

## మొగళ్లూరులో ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు..



**పొదలకూరు,ఏప్రిల్20.అక్షర టైమ్స్:-** పొదలకూరు మండలం మొగళ్లూరు గ్రామంలో సోమవారం రాత్రి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ వేడుకలను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి, పరస్పరం పంచిపెట్టుకుంటూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. గ్రామంలోని ప్రధాన వీధుల్లో ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేసి సీఎం పట్ల అభిమానాన్ని చాటుకున్నారు. కార్యకర్తలు టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమిస్తున్నారని కొనియాడారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు ద్వారా ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువస్తున్నారని పేర్కొన్నారు. గ్రామీణాభివృద్ధి, మౌలిక సదుపాయాల పెంపు, యువతకు ఉపాధి అవకాశాల కల్పనలో ఆయన చేస్తున్న కృషి ప్రశంసనీయమని తెలిపారు.

అలాగే సీఎం జన్మదినాన్ని రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు పండుగలా జరుపుకుంటున్నారని పేర్కొన్నారు. ఆయన నాయకత్వంపై ప్రజల్లో విశ్వాసం మరింత పెరుగుతోందని తెలిపారు. ఇటువంటి వేడుకలు నాయకుడిపై ప్రజల ప్రేమ, గౌరవాన్ని ప్రతిబింబిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పొదలకూరు పిఎసిఎస్ డైరెక్టర్ కోడూరు పెంచల భాస్కర్ రెడ్డి, స్థానిక నాయకులు మలిరెడ్డి ఓబుల్ రెడ్డి, మూలి శ్రీనివాసులు రెడ్డి, పలుకూరు మదనమోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. గ్రామస్తులు, యువకులు, పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను మరింత ఉత్సాహంగా మార్చారు.

## విజయవాడ పటమట క్యాంటీన్‌కు సీఎం దంపతులు

### సీఎం చంద్రబాబు తన జన్మదినం సందర్భంగా అన్న క్యాంటీన్‌కు

### విజయవాడ పటమట క్యాంటీన్‌లో అల్పాహారం చేయనున్న సీఎం దంపతులు



సీఎం చంద్రబాబు నాయుడు తన జన్మదినం సందర్భంగా ప్రజలతో మమేకమయ్యే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈరోజు ఉదయం 9:30 గంటలకు విజయవాడలోని పటమట అన్న క్యాంటీన్‌కు తన అర్ధాంగి నారా భువనేశ్వరితో కలిసి వెళ్లి అల్పాహారం చేయనున్నారు. పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్‌లోనే తన పుట్టినరోజు వేడుకను జరుపుకోవాలని ఆయన నిర్ణయించుకున్నారు. ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని నారా భువనేశ్వరి భారీ విరాళం ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 269 అన్న క్యాంటీన్ల ఒక రోజు నిర్వహణ ఖర్చుల నిమిత్తం ఆమె రూ.76 లక్షలను విరాళంగా అందించారు. ఈ విరాళంతో నేడు రాష్ట్రంలోని అన్ని అన్న క్యాంటీన్లలో ప్రజలకు ఉచితంగా ఆహారాన్ని అందించనున్నారు. ముఖ్యమంత్రి జన్మదినం రోజున రాష్ట్రవ్యాప్తంగా పేదలు, సామాన్యులు ఉచితంగా భోజనం చేసేలా ఏర్పాట్లు చేయడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. సీఎం దంపతుల రాక సందర్భంగా పటమట అన్న క్యాంటీన్ వద్ద అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు.

## మహిళల రక్షణకు అవగాహనతో ముందడుగు

### - మహిళల భద్రతకు భంగం కలిగితే కఠిన చర్యలు

### - బాల్య వివాహాలు నేరం : డీఎస్పీ భార్గవి






**ఆదోని,ఏప్రిల్20.అక్షర టైమ్స్:-**ఆదోని మండలం పెద్ద తుంబళం బీసీ స్కూల్ ప్రగాణం నందు మహిళల భద్రత,బాల్య వివాహాలు నివారణ బాలిక విద్యాభివృద్ధిపైమహిళలపై నేరాల అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పార్థసారథి, డిఎస్పి భార్గవి, తాలూకు సీఐ నల్లప్ప, డాక్టర్ ఆశాలత, ఎస్సై మహేష్ కుమార్, ఎస్సై విద్య శ్రీ, అడ్వకేట్ చంద్రయ్య రాజేంద్రప్రసాద్ సుమంగళి హాజరయ్యారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పటేల్ ఆదేశాల మేరకు పెద్ద తుంబళం బీసీ స్కూల్ ప్రగాణం నందు ఏర్పాటుచేసిన మహిళల నేరాల అవగాహన సదస్సు లో ఎస్సై విద్య శ్రీ మాట్లాడుతూ, మహిళల తమ హక్కుల చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని తెలియజేశారు. చిన్న సమస్య అయినా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే ఫిర్యాదు చేయాలని పోలీస్ శాఖ ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటుందని తెలిపారు. తాలూకు సిఐ నల్లప్ప మాట్లాడుతూ, మహిళలపై జరిగే వేధింపులు, మోసాలు, గృహ హింస వంటి సమస్యలపై పోలీసులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటున్నారు అని తెలిపారు. ప్రతి కేసును చట్టబద్ధంగా పరిశీలించి తక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు. మహిళ భద్రత ప్రతి ఒక్కరిదిబాధ్యతను తెలిపారు. మహిళలపై వేధింపులు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని బాలికల చదువుకు ప్రాధాన్యం ఇవ్వాలని తల్లిదండ్రులకు తెలిపారు. మహిళలకు ఏ సమస్యలు వచ్చినా డయల్ 112, మహిళ హెల్ప్ లైన్లు 181, చైల్డ్ లైన్ 1098, సైబర్ హెల్ప్ లైన్ 1930 నంబర్లకు కాల్ చేయాలని వరకట్న సమస్యలు ఉన్న పోలీస్ కంప్లైంట్ చేయాలని సూచించారు. డాక్టర్ ఆశాలత మాట్లాడుతూ మహిళల ఆరోగ్యం మానసిక ధైర్యం కూడా అంతే ముఖ్యమని అన్నారు. సమస్యలు ఎదురైనప్పుడు ఒంటరిగా బాధపడకుండా కుటుంబ సభ్యులు అధికారులు సహాయం తీసుకోవాలని సూచించారు. ఎస్సై విద్య శ్రీ మాట్లాడుతూ మహిళల తమ హక్కుల చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని తెలియజేశారు. చిన్న సమస్య అయినా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే ఫిర్యాదు చేయాలని పోలీస్ శాఖ ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పి భార్గవి మాట్లాడుతూ, మహిళల భద్రత సమాజ అభివృద్ధికి పునాది అని తెలిపారు. మహిళలపై వేధింపులు, హింసకు పాల్పడే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని పేర్కొంటూ బాలికల చదువుకు ప్రాధాన్యం ఇవ్వాలని తల్లిదండ్రులకు సూచించారు. తల్లిదండ్రులు ఆడపిల్లలతో పాటు మగ పిల్లలకు సమాజంలో ఎలా మెలగాలో నేర్పించాలని పిల్లలతో కలిసి సమయాన్ని గడపాలని సూచించారు. గ్రామాల్లో అపరిచితులు తిరుగుతున్నట్లు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలియజేశారు. మహిళలపై జరిగే నేరాలను హరి కట్టడం కోసం పోలీసులు కట్టదిట్టమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఏదైనా అన్యాయం జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, మహిళలు భయపడకుండా ముందుకు రావాలని సూచించారు. ప్రభుత్వం మహిళల రక్షణ కోసం అనేక చట్టాలు హెల్ప్ లైన్లు అమలు చేసిందని వివరించారు. ప్రజల సహకారంతోనే నేరాలను అరికట్ట వచ్చని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ మహిళల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. సమాజంలో మహిళలకు గౌరవం కల్పించడం ద్వారా మాత్రమే నేరాలు తగ్గుతావని తెలియజేశారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళలలో అవగాహన పెరిగి తమ భద్రతపై నమ్మకం పెరిగిందని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయం సిబ్బంది, ఐసిడిఎస్ అంగన్వాడీ సిబ్బంది, డి ఆర్ డి ఏ సంస్థ సిబ్బంది, కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### చీ..ఉలవలు తింటారా అనుకోవద్దు..
## రేసు గుర్రంలా ఉరికే ఆరోగ్యం కోసం..



జ్వరం, ఆయాసం, దగ్గు వంటి సమస్యలతో బాధపడేవారు ఉలవల కషాయం తాగడం ఎంతో మేలు. ఈ కషాయం జ్వరం, దగ్గు వంటి సమస్యల నుంచి తక్షణ ఉపశమనం అందిస్తుంది. అంతేకాదు.. తరచూ ఎక్కిళ్లు వచ్చేవారికి ఉలవలు మంచి మందులా పనిచేస్తుంది. తరచూ ఉలవలు తీసుకోవడం వల్ల ఎక్కిళ్ల సమస్య నుంచి తక్షణ ఉపశమనం పొందుతారు. ఉలవలు..మంచి బలవర్ధకమైన ఆహారం. మన శరీరానికి శక్తిని అందించడంతో పాటు అనేక అనారోగ్య సమస్యలను దూరం చేస్తాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఉలవల్లో ఫైబర్ పుష్కలగా ఉంటుంది. ప్రోటీన్, ఐరన్, కాల్షియం, ఫాస్ఫరస్, పీచుపదార్థం వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఊబకాయం సమస్య ఉన్నవారు ఉలవలను తినటం మంచిదని నిపుణులు చెబుతున్నారు. ఉలవల్లోని ఫైబర్ శరీరంలో చెడు కొలెస్ట్రాల్ కరిగించడంలో దోహదపడుతుంది. తద్వారా బరువు అదుపులో ఉంచుతుంది. మూత్ర సంబంధిత సమస్యలు నివారించడంలో ఉలవలు సహాయపడతాయి. దీనికోసం ఓ కప్పు ఉలవ చారుకు సమానంగా కొబ్బరి నీళ్లు తీసుకుంటే మూత్రంలో మంట తగ్గుతుంది. తరచూ మూత్రంలో మంటతో బాధపడేవారు ఈ చిట్కా పాటించండి. జ్వరం, ఆయాసం, దగ్గు వంటి సమస్యలతో బాధపడేవారు ఉలవల కషాయం తాగడం ఎంతో మేలు. ఈ కషాయం జ్వరం, దగ్గు వంటి సమస్యల నుంచి తక్షణ ఉపశమనం అందిస్తుంది. అంతేకాదు.. తరచూ ఎక్కిళ్లు వచ్చేవారికి ఉలవలు మంచి మందులా పనిచేస్తుంది. తరచూ ఉలవలు తీసుకోవడం వల్ల ఎక్కిళ్ల సమస్య నుంచి తక్షణ ఉపశమనం పొందుతారు. కిడ్నీ సమస్యల నుంచి ఉపశమనం కల్పించడంలో ఉలవలు దోహదపడతాయి. వీటిలోని పోషకాలు కిడ్నీలో రాళ్లు ఏర్పడకుండా రక్షిస్తాయి. అంతేకాదు హృదయ సంబంధ సమస్యలు రాకుండా ఉలవలు రక్షిస్తాయి. పిల్లల ఎదుగుదలకు ఉలవలు ఎంతో మేలు చేస్తాయి. ఇవి పిల్లల శారీరక, మానసిక ఆరోగ్యానికి సహాయపడతాయి. వారికి బలాన్ని ఇస్తాయి. అనారోగ్య సమస్యలు రాకుండా కాపాడతాయి. చర్మ సమస్యల నివారణలో, కీళ్ళ నొప్పుల నివారణలో బాగా పని చేస్తాయి.

### చియా సీడ్స్, నల్ల ఎండు ద్రాక్ష కలిపి
## నానపెట్టి తీసుకుంటే ఇన్ని లాభాలా..?



చియా విత్తనాలు ఎక్కువసేపు కడుపు నిండుగా ఉంచుతాయి. ఎండుద్రాక్ష స్వీట్ తినాలన్న కోరికను తగ్గిస్తుంది. వాటి నీరు కొవ్వును వేగంగా కరిగిస్తుంది. బరువు తగ్గడానికి సహాయ పడుతుంది. నల్ల ఎండుద్రాక్ష, చియా విత్తనాలు రెండూ యాంటీఆక్సిడెంట్లను కలిగి ఉంటాయి. ఇవి నానబెట్టిన నీటిని ప్రతిరోజూ ఉదయం తాగడం వల్ల చర్మం ఆరోగ్యంగా, ప్రకాశవంతంగా మారుతుంది. నల్ల ఎండుద్రాక్ష, చియా విత్తనాల నీరు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఈ రెండింటినీ కలిపి తాగడం వల్ల శరీరానికి లోపలి నుంచి పోషణ, శక్తి లభిస్తాయి. నల్ల ఎండుద్రాక్షలో ఐరన్, చియా విత్తనాలలో ఫైబర్, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. వీటి నీటిని తాగడం వల్ల శరీరంలో హిమోగ్లోబిన్ పెరిగి రక్తహీనత సమస్య తొలగిపోతుంది. చియా విత్తనాలలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఎండుద్రాక్ష కూడా జీర్ణక్రియకు సహాయపడుతుంది. ఇవి నానబెట్టిన నీరు మలబద్ధకం, గ్యాస్, అజీర్తి వంటి సమస్యలను తొలగిస్తుంది. నల్ల ఎండుద్రాక్షలో విటమిన్ సి, చియా విత్తనాలలో యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. వీటి నీరు రోగ నరోధక శక్తిని పెంచుతుంది. జలుబు, ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశాలు తగ్గుతాయి. ఎండుద్రాక్ష, చియా విత్తనాలలో ఒమేగా -3 కొవ్వు ఆమ్లాలు, పొటాషియం ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్ ను నియంత్రిస్తాయి. వాటి నీరు గుండెపోటు ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఈ రెండింటిలో కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం వంటి ఖనిజాలు ఉన్నాయి. ప్రతిరోజూ వాటి నీటిని తాగడం వల్ల ఎముకలు బలోపేతం అవుతాయి. నల్ల ఎండుద్రాక్ష, చియా విత్తనాలు రెండూ సహజ చక్కెర, ప్రోటీన్ కలిగి ఉంటాయి. ఇవి శరీరానికి తక్షణ శక్తిని ఇస్తాయి. ఉదయాన్నే వీటి నీటిని తాగడం వల్ల రోజంతా చురుగ్గా ఉండవచ్చు. చియా విత్తనాలు ఎక్కువసేపు కడుపు నిండుగా ఉంచుతాయి. ఎండుద్రాక్ష స్వీట్ తినాలన్న కోరికను తగ్గిస్తుంది. వాటి నీరు కొవ్వును వేగంగా కరిగిస్తుంది. బరువు తగ్గడానికి సహాయ పడుతుంది. నల్ల ఎండుద్రాక్ష, చియా విత్తనాలు రెండూ యాంటీఆక్సిడెంట్లను కలిగి ఉంటాయి. ఇవి నానబెట్టిన నీటిని ప్రతిరోజూ ఉదయం తాగడం వల్ల చర్మం ఆరోగ్యంగా, ప్రకాశవంతంగా మారుతుంది.

### పొరపాటున కూడా ఉదయం ఖాళీ
### కడుపుతో ఇవి అస్సలు తినకండి.. పెద్ద ప్రమాదమే!



ఉదయం అల్పాహారంలో తినడం వల్ల కడుపులో అసౌకర్యం, శక్తి లేకపోవడం లేదా పోషకాలను సరిగా గ్రహించకపోవడం వంటి సమస్యలు ఎదురవుతాయి. రోజు మీ అల్పాహారం సమతుల్యంగా ఉండటం ముఖ్యం. ఇందులో ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వు, సంక్లిష్ట కార్బోహైడ్రేట్లు ఉంటాయి.. కొన్ని ఆహారాలు ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా భావిస్తారు. కానీ ఉదయం అల్పాహారంలో వాటిని తినడం ఆరోగ్యానికి మంచిది కాదంటున్నారు వైద్య నిపుణులు. కొన్ని ఆహారాలను ఖాళీ కడుపుతో తినడం వల్ల మీ శరీరంపై ప్రతిచర్యలు కలుగుతాయి. ఈ ఆహారాలలో పోషకాలు పుష్కలంగా ఉన్నప్పటికీ, ఆమ్లత్వం, ఫైబర్, చక్కెర అధికంగా ఉండే ఈ పదార్థాలను ఉదయం అల్పాహారంలో తినడం వల్ల కడుపులో అసౌకర్యం, శక్తి లేకపోవడం లేదా పోషకాలను సరిగా గ్రహించకపోవడం వంటి సమస్యలు ఎదురవుతాయి. రోజు మీ అల్పాహారం సమతుల్యంగా ఉండటం ముఖ్యం. ఇందులో ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వు, సంక్లిష్ట కార్బోహైడ్రేట్లు ఉంటాయి. ఉదయాన్నే మీరు ఏమి తినకూడదో తెలుసుకుందాం. సిట్రస్ పండ్లు: సిట్రస్ పండ్లలో విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. కానీ వాటి అధిక ఆమ్లత్వం ఖాళీ కడుపుతో తింటే కడుపు పొరను చికాకుపెడుతుంది. ఇది ముఖ్యంగా యాసిడ్ రిఫ్లక్స్ ఉన్నవారిలో అసౌకర్యాన్ని కలిగిస్తుంది.

**పచ్చి కూరగాయలు:** పచ్చి కూరగాయలలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. కానీ వాటిలో కరగని ఫైబర్ కూడా ఎక్కువగా ఉంటుంది. వీటిని ఖాళీ కడుపుతో తింటే హానికరం కావచ్చు. ఉదయం వాటిని తినడం వల్ల ఉబ్బరం, గ్యాస్ లేదా కడుపు తిమ్మిర్లు వస్తాయి.

**గ్రానోలా:** ప్రజలు తరచుగా వాటిని ప్రయోజనకరంగా భావిస్తారు, కానీ గ్రానోలాలో అధిక మొత్తంలో చక్కెర మరియు శుద్ధి చేసిన నూనె ఉంటాయి. ఉదయం ఖాళీ కడుపుతో చక్కెరతో కూడిన వస్తువులను తినడం వల్ల శక్తి తగ్గుతుంది.

**గ్రీన్ స్మూతీ:** కాలే, పాలకూర వంటి ఆకు కూరలు ఆరోగ్యకరమైనవి. కానీ మీరు వాటిని పచ్చిగా తింటే వాటిలో అధిక మొత్తంలో ఆక్సలేట్, ఫైబర్ ఉంటాయి. ఖాళీ కడుపుతో వీటిని తీసుకోవడం వల్ల కాల్షియం లోపం నిరోధించవచ్చు. దీనివల్ల మీరు ఉబ్బరం లేదా గ్యాస్ వంటి సమస్యలను ఎదుర్కొంటారు. ఎల్లప్పుడూ ఉడికించిన వాటిని తినండి.

**టమోటాలు:** యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి. టమోటాలు చాలా పుల్లగా ఉంటాయి. అల్పాహారంగా వీటిని తినడం వల్ల కడుపు పొర చికాకు కలిగిస్తుంది. కాలక్రమేణా గ్యాస్ట్రిటిస్ లేదా యాసిడ్ రిఫ్లక్స్ సమస్యను పెంచుతుంది.

**అరటిపండ్లలో.. :** పొటాషియం పుష్కలంగా ఉంటుంది. కానీ చక్కెర అధికంగా ఉంటుంది. ఖాళీ కడుపుతో తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయి పెరుగుతుంది. రక్తంలో మెగ్నీషియం అకస్మాత్తుగా పెరుగుతుంది. ఇది గుండె ఆరోగ్యాన్ని పాడు చేస్తుంది.

# స్వీట్లు తిన్న 30 నిమిషాల్లో.. శరీరంలో ఏం జరుగుతుందో తెలుసా?

**చక్కెర తిన్న 30 నిమిషాల్లోనే శరీరంలో కీలక మార్పులు**

**అధిక చక్కెర వాడకం కాలేయం, గుండె ఆరోగ్యానికి చేటు**

**ఘన పదార్థాల కన్నా కూల్ డ్రింక్స్‌లోని చక్కెర మరింత ప్రమాదకరం**

**శీతల పానీయాలతో టైప్-2 డయాబెటిస్ ముప్పు 20 శాతం అధికం**

**రోజుకు 25 గ్రాములకు మించి చక్కెర వాడొద్దని డబ్ల్యూహెచ్ఓ సూచన**





మనం ఇష్టంగా తినే స్వీట్లు, చక్కెర పదార్థాలు నోటికి రుచిని పంచినా, అవి తిన్న కేవలం అరగంటలోనే మన శరీరంలో పెను మార్పులకు కారణమవుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. చక్కెర శరీరంలోకి చేరగానే రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు వేగంగా పెరుగుతాయి. దీనిని అదుపులోకి తెచ్చేందుకు ప్యాంక్రియాస్ ఇన్సులిన్‌ను విడుదల చేస్తుంది. ఇదే సమయంలో మెదడులో 'డొపమైన్' అనే హార్మోన్ విడుదలై తాత్కాలికంగా ఆనందాన్ని, ఉత్సాహాన్ని కలిగిస్తుంది.అయితే ఈ ఉత్సాహం కొద్దిసేపే ఉంటుంది. అరగంట తర్వాత రక్తంలోని చక్కెర స్థాయిలు ఒక్కసారిగా పడిపోవడంతో 'షుగర్ క్రాష్'కు గురవుతాం. దీనివల్ల నీరసం, మళ్లీ ఆకలిగా అనిపించడం వంటి లక్షణాలు కనిపిస్తాయి.

**అంతర్గత అవయవాలపై తీవ్ర ప్రభావం**

అధిక చక్కెర వినియోగం కాలేయంపై తీవ్ర ఒత్తిడిని కలుగజేస్తుంది. అదనపు చక్కెరను కాలేయం కొవ్వుగా మార్చడం వల్ల కాలక్రమేణా 'ఫ్యాటీ లివర్' సమస్య తలెత్తుతుంది. అంతేకాకుండా, రక్తనాళాల్లో వాపు (ఇన్‌ఫ్లమేషన్) ఏర్పడి గుండె సంబంధిత వ్యాధుల ముప్పు పెరుగుతుంది. చర్మంపై ముడతలు రావడం, రోగనిరోధక శక్తి తగ్గడం వంటి సమస్యలకు కూడా అధిక చక్కెర వాడకమే కారణమని అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి.ఇటీవల జరిపిన పరిశోధనల ప్రకారం మనం తినే ఘన పదార్థాల కన్నా శీతల పానీయాల్లోని 'లిక్విడ్ షుగర్' కేవలం 15 నిమిషాల్లోనే రక్తంలో కలిసిపోతుందని తేలింది. దీనివల్ల టైప్-2 డయాబెటిస్ వచ్చే ప్రమాదం 20 శాతం అధికంగా ఉంటుందని ప్రముఖ వైద్య పత్రిక 'ల్యాన్సెట్' తన కథనంలో పేర్కొంది. చక్కెరను పూర్తిగా మానేయడం కష్టమైనప్పటికీ, రోజుకు 25 గ్రాములకు మించి తీసుకోకపోవడం ఆరోగ్యానికి శ్రేయస్కరమని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) సూచిస్తోంది.

# మీ బడ్జెట్?లో యూరప్ ట్రిప్.. టాప్ 5 చౌక యూరప్ దేశాలు ఇవే..











యూరప్‌కు వెళ్లడం ఎల్లప్పుడూ ఖరీదైనదిగా ఉండనవసరం లేదు. చాలా మంది యూరప్ అంటే పారిస్, లండన్ లేదా రోమ్ వంటి పెద్ద నగరాలు అని అనుకుంటారు. ఇది చాలా ఖరీదైనది కావచ్చు. కానీ నిజం ఏమిటంటే యూరప్‌లో చాలా అందమైన, సరసమైన దేశాలు ఉన్నాయి. ఇక్కడ మీరు ఎక్కువ డబ్బు ఖర్చు చేయకుండా గొప్ప సమయాన్ని గడపవచ్చు. యూరప్‌లోని 5 చౌక దేశాలు ఏంటి.? ఈరోజు తెలుసుకుందాం..

**బల్గేరియా:** యూరప్‌లో సందర్శించడానికి అత్యంత చౌకైన ప్రదేశాలలో బల్గేరియా ఒకటి. రంగులు, చరిత్రతో నిండిన ప్లోవ్‌డివ్ పాత పట్టణం గుండా మీరు నడవవచ్చు. ఎండ ఎక్కువగా ఉండే, రద్దీగా లేని నల్ల సముద్రం వెంబడి ఉన్న బీచ్‌లను కూడా మీరు ఆస్వాదించవచ్చు. మీరు ప్రకృతిని ఇష్టపడితే, హైకింగ్ లేదా స్కీయింగ్ కోసం పర్వతాలను వీక్షించవచ్చు. ఇక్కడ ఆహారం చౌకగా, రుచికరంగా ఉంటుంది. పబ్లిక్ బస్సులు, రైళ్లు ఉపయోగించడానికి సులభమైనవి, చాలా సరసమైనవి. డబ్బు ఆదా చేయాలనుకునే ప్రయాణికులకు ఈ దేశం నిజంగా మంచిది.

**రొమేనియా:** రొమేనియా ఒక అద్భుత కథలోని ప్రదేశంలా అనిపిస్తుంది. మీరు డ్రాక్యులా కోట అని పిలువబడే ప్రసిద్ధ బ్రాన్ కోట వంటి కోటలను సందర్శించవచ్చు. ఈ దేశం పచ్చని కొండలు, ప్రశాంతమైన గ్రామాలు, పాత సంప్రదాయాలతో నిండి ఉంది. ట్రాన్సిల్వేనియా అన్వేషించడానికి గొప్ప ప్రాంతం, మీరు హైకింగ్ లేదా ప్రకృతి పర్యటనలను ఇష్టపడితే కార్పాతియన్ పర్వతాలు ఉన్నాయి. రాజధాని బుకారెస్ట్‌లో చాలా పార్కులు, మ్యూజియంలు, చూడటానికి సరదా ప్రదేశాలు ఉన్నాయి. ఉత్తమ భాగం ఏమిటంటే ప్రతిదీ చాలా ఇతర యూరోపియన్ దేశాల కంటే చాలా చౌకగా ఉంటుంది.

**అల్బేనియా:** అల్బేనియా అంతగా ప్రసిద్ధి చెందలేదు. కానీ ఇది యూరప్‌లోని ఉత్తమ బడ్జెట్ గమ్యస్థానాలలో ఒకటి. ఇది గ్రీస్‌లో ఉన్న బీచ్‌ల మాదిరిగానే కనిపించే శుభ్రమైన నీలిరంగు బీచ్‌లను కలిగి ఉంది. ప్రజలు దయగలవారు. ఆహారం తాజాగా మరియు రుచితో నిండి ఉంటుంది. రాతి ఇళ్ళు, అద్భుతమైన దృశ్యాలను కలిగి ఉన్న బెరాట్, జిరోకాస్టర్ వంటి పాత పట్టణాలను మీరు సందర్శించవచ్చు. ఎక్కువ మంది పర్యాటకులు ఉండరు కాబట్టి ఇది మరింత ప్రశాంతంగా, ప్రత్యేకంగా అనిపిస్తుంది. బీచ్ సంస్కృతి, పొదుపు కోరుకునే వ్యక్తులకు అల్బేనియా సరైనది.

**పోలాండ్:** పోలాండ్ చరిత్ర, ఆకర్షణలతో నిండి ఉంది. క్రాకో, వార్సా వంటి నగరాల్లో అందమైన వీధులు, పాత భవనాలు, ఆనందించడానికి చాలా సంస్కృతి ఉన్నాయి. క్రాకో చౌకగా, శక్తితో నిండినందున విద్యార్థులు, బ్యాక్‌ప్యాకర్లకు చాలా నచ్చుతుంది. మీరు రుచికరమైన పోలిష్ ఆహారాన్ని ప్రయత్నించవచ్చు. మ్యూజియంలను సందర్శించండి. ఎక్కువ డబ్బు ఖర్చు చేయకుండా నడక పర్యటనలకు వెళ్లండి. మీరు ప్రకృతిని ఇష్టపడితే పోలాండ్‌లో అందమైన గ్రామీణ సరస్సులు, అడవులు కూడా ఉన్నాయి. మీరు బడ్జెట్‌లో ప్రయాణిస్తుంటే యూరప్‌లో వెళ్ళడానికి ఇది ఉత్తమమైన ప్రదేశాలలో ఒకటి.

**హంగేరీ:** బడ్జెట్ ప్రయాణికులకు హంగేరీ మరో అగ్ర ఎంపిక. రాజధాని నగరం బుడాపెస్ట్ వెచ్చని స్నానపు గదులు, వంతెనలు, అద్భుతమైన భవనాలకు ప్రసిద్ధి చెందింది. ఇది గతం నుంచి వచ్చిన నగరంలా కనిపిస్తుంది. కానీ ఇప్పటికీ జీవితం, వినోదంతో నిండి ఉంది. మీరు చౌకైన ఆహారం, చౌకైన బస స్థలాలను కనుగొనవచ్చు. ఇది సుదీర్ఘ పర్యటనలకు గొప్పగా చేస్తుంది. దేశంలోని ఇతర ప్రాంతాలలో కోటలు, చిన్న పట్టణాలు, సరస్సులు కూడా ఉన్నాయి. హంగేరీ అందం, చరిత్ర కలిగి ఉంది.

# అరటి పండు తిన్న తర్వాత ఈ పదార్థాలు తింటున్నారా..? మీ లైఫ్ డెంజర్‌లో పడినట్టే..







అరటి పండులో లెక్కలేనన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. దీనిని పోషకాల పవర్ హౌస్ అంటారు. ఈ పండులో అనేక రకాల పోషకాలు ఉంటాయి. దీన్ని తినడం వల్ల శరీరానికి తక్షణ శక్తి లభిస్తుంది. అరటి పండులో మెగ్నీషియం, పొటాషియం, పీచు మొదలైన పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అరటి పండుతో అనేక ప్రయోజనాలున్నప్పటికీ.. కొన్ని ఫుడ్స్‌తో కలిపి తినకూడదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అలాంటి ఆహారాలేంటో ఇక్కడ తెలుసుకుందాం.. అరటిపండు తిన్న తర్వాత పుల్లని పండ్లు తినకూడదు. అరటిపండు తిన్న తర్వాత పుల్లని పండ్లు తినడం వల్ల అజీర్ణం చేస్తుంది. దీంతో జీర్ణ సమస్యలు తలెత్తుతాయి. అలాగే, అరటిపండ్లు, పాలు ఎప్పుడూ కలిపి తినకూడదని నిపుణులు చెబుతున్నారు. ఈ కలయిక మీ ఆరోగ్యానికి హానికరం. అరటిపండ్లు తిన్న తర్వాత వీటిని తీసుకోవడం వల్ల పొట్ట సమస్యలు కలిగిస్తాయి. అరటిపండు తిన్న తర్వాత పుల్లని పండ్లు తినకూడదు. అరటిపండు తిన్న తర్వాత పుల్లని పండ్లు తినడం వల్ల అజీర్ణం చేస్తుంది. దీంతో జీర్ణ సమస్యలు తలెత్తుతాయి. అలాగే, అరటిపండ్లు, పాలు ఎప్పుడూ కలిపి తినకూడదని నిపుణులు చెబుతున్నారు. ఈ కలయిక మీ ఆరోగ్యానికి హానికరం. అరటిపండ్లు తిన్న తర్వాత వీటిని తీసుకోవడం వల్ల పొట్ట సమస్యలు కలిగిస్తాయి.


అరటిపండ్లు తిన్న తర్వాత తీపి పదార్థాలు కూడా తినకూడదని నిపుణులు చెబుతున్నారు. అరటిపండ్లు తిన్న తర్వాత వాటిని తీసుకోవడం వల్ల శరీరంలో రక్తంలో చక్కెర స్థాయి పెరుగుతుంది. మధుమేహం లేకపోయినా అరటి పండు తర్వాత స్వీట్స్ తినకూడదని చెబుతున్నారు.

అంతేకాదు.. రాత్రిపూట కూడా అరటి పండును అస్సలు తినకూడదని నిపుణులు చెబుతుంటారు. బనానా తిన్న తర్వాత వేయించిన పదార్థాలు తినకూడదు. కారంతో చేసిన పదార్థాలకు వీలైనంత దూరంగా ఉండాలి. కాఫీలు, టీలు బనానా తిన్నాక తాగడం మానేయాలి. దీని వల్ల జీర్ణసమస్యలు , అలెర్జీలు, ముఖంపై మచ్చలు వస్తాయి.

అలాగే అరటిపండు తిన్న తర్వాత కాఫీ తాగకూడదు. ఈ సమయంలో కాఫీ తాగడం వల్ల మలబద్ధకం ఏర్పడుతుంది. అరటిపండు తిన్న వెంటనే చల్లటి నీరు తాగకూడదు. దీనివల్ల జీర్ణ ప్రక్రియలో ఆటంకాలు ఏర్పడతాయి. రాత్రిపూట సాధ్యమైనంతవరకు అరటి పండును తినకపోవడమే మేలు.

బంగాళదుంప, అరటి పండును కలిపి తినకూడదని నిపుణులు చెబుతున్నారు. బంగాళదుంపలో పిండిపదార్థం ఎక్కువగా ఉంటుంది. రెండింటినీ కలిపి తినడం వల్ల జీర్ణ సమస్యలు, గ్యాస్, మలబద్ధకం వంటి సమస్యలు ఏర్పడవచ్చు. అందుకే ఈ రెండింటి కాంబినేషన్‌కు దూరంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.

# అలసత్వం వద్దు.. నిద్ర తగ్గితే వచ్చే 5 ప్రమాదకర సమస్యలు ఇవే



నిద్ర అనేది మనిషి ఆరోగ్యం, శ్రేయస్సులో అత్యంత ముఖ్యమైన భాగం. అవసరమైన గంటలు నిద్ర లేకపోవడం, మంచి నాణ్యత గల నిద్ర దొరకకపోవడం వల్ల ఆరోగ్యంపై అనేక విధాలుగా ప్రభావం పడుతుంది. ప్రతిరోజూ కనీసం 7-8 గంటలు నిద్రపోవడం చాలా ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు. అయితే, చాలామంది తమ నిద్ర సమయాన్ని ఇతర పనుల కోసం కేటాయించి విశ్రాంతి తీసుకోవడం లేదు ఇలా చేయడం వల్ల కేవలం నిద్ర ఆరోగ్యంపైనే కాదు, మొత్తం శరీరం, శ్రేయస్సుపైనా ప్రతికూల ప్రభావం పడుతుంది. బరువు పెరగడం నుంచి క్యాన్సర్, మధుమేహం, డిప్రెషన్ వంటి తీవ్రమైన వ్యాధుల ముప్పు పెరగడం వరకు, ఈ జాబితా అంతులేనిది. అందుకే, చక్కగా నిద్రపోవడం అత్యవసరం. మీరు నిద్ర గంటలను తగ్గించుకుంటే మీ శరీరానికి ఏమి జరుగుతుందో తెలుసుకోండి..

**1. బరువు పెరుగుట:** మీరు నిద్ర లేకపోతే, అది ఆకలిని నియంత్రించే హార్మోన్లైన 'ఘ్రెలిన్', 'ల్యాప్టిన్' సమతుల్యతను ప్రభావితం చేస్తుంది. దీనివల్ల మీకు అధిక కేలరీలు, చక్కెర పదార్థాలపై కోరిక పెరిగి, ఎక్కువగా తినేలా చేస్తుంది. ఇది తక్కువ శక్తి, తక్కువ శారీరక శ్రమతో కలిసి బరువు పెరగడానికి దారితీస్తుంది.

**2. టైప్ 2 మధుమేహం ప్రమాదం:** మీరు నిద్రలేమితో బాధపడుతున్నప్పుడు, ఇన్సులిన్‌ను సమర్థవంతంగా ఉపయోగించుకునే మీ శరీర సామర్థ్యం దెబ్బతింటుంది. దీనివల్ల 'ఇన్సులిన్ రెసిస్టెన్స్' ఏర్పడుతుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతుంది, కాలక్రమేణా టైప్ 2 మధుమేహానికి దారితీస్తుంది.

**3. గుండె జబ్బుల ప్రమాదం:** నిద్రలేమి గుండె ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంది. ఇది అధిక రక్తపోటుకు దారితీస్తుంది, 'కార్టిసాల్' వంటి ఒత్తిడి హార్మోన్లను పెంచుతుంది మరియు మంటను కలిగిస్తుంది. ఈ కారకాలన్నీ కలిసి గుండె జబ్బులు, స్ట్రోక్ మరియు ఇతర గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతాయి.

**4. బలహీనమైన రోగనిరోధక వ్యవస్థ**: నిద్రలో మీ శరీరం 'సైటోకైన్‌లను' విడుదల చేస్తుంది, ఇవి అంటువ్యాధులు మరియు మంటలతో పోరాడటానికి సహాయపడతాయి. అయితే, మీకు అవసరమైన నిద్ర లేకపోతే, సైటోకైన్ ఉత్పత్తి తగ్గుతుంది. ఇది రోగనిరోధక వ్యవస్థను బలహీనపరుస్తుంది. **5. క్యాన్సర్ ప్రమాదం:** తక్కువ నిద్ర దెబ్బతినడాన్ని సరిచేసే మరియు కణాల పెరుగుదలను నియంత్రించే శరీర సామర్థ్యాన్ని కూడా ప్రభావితం చేస్తుంది. దీనితో పాటు, ఇది 'మెలటోనిన్' ఉత్పత్తిని కూడా ప్రభావితం చేస్తుంది, ఇది రొమ్ము, ప్రోస్టేట్ మరియు కొలొరెక్టల్ క్యాన్సర్ వంటి కొన్ని క్యాన్సర్‌ల అభివృద్ధికి దారితీస్తుంది

# సామాన్యుడు చేతిలో చిల్లిగవ్వ ఉండదు

## ఇరాన్ యుద్ధంతో ప్రపంచానికి పొంచి ఉన్నఆర్థిక ముప్పు




ఇరాన్ యుద్ధం, పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలు కేవలం భౌగోళిక సరిహద్దులకే పరిమితం కాకుండా, ప్రపంచవ్యాప్తంగా ప్రతి సామాన్యుడి ఆర్థిక జీవితాన్ని ఎలా అతలాకుతలం చేయబోతున్నాయో ఇంటర్నేషనల్ విశ్లేషణలు స్పష్టం చేస్తున్నాయి. అంతర్జాతీయ నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ఈ యుద్ధం క్షిపణుల కంటే ఎక్కువగా మనుషుల జేబులపై, ఉద్యోగాలపై, రోజువారీ అవసరాలపై తీవ్ర ప్రభావం చూపనుంది.ముఖ్యంగా ద్రవ్యోల్బణం మళ్లీ విజృంభించే ప్రమాదం పొంచి ఉందని వాషింగ్టన్ నిపుణులు హెచ్చరిస్తున్నారు. చమురు, సహజ వాయువు సరఫరాకు ముప్పు వాటిల్లిన వెంటనే పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతాయి. ఇది రవాణా ఖర్చులను పెంచి తద్వారా పాలు, కూరగాయలు, మందుల వంటి నిత్యావసర వస్తువుల ధరలను సామాన్యుడికి అందనంత ఎత్తుకు తీసుకెళ్తుంది. అంటే, ప్రజల ఆదాయం పెరగకపోయినా, ఖర్చులు మాత్రం ఊహించని రీతిలో భారమవుతాయి.ప్రస్తుత తరుణంలో ప్రపంచం 'స్టాగ్ఫ్లేషన్' అనే అత్యంత ప్రమాదకరమైన ఆర్థిక సంక్షోభంలో చిక్కుకునే అవకాశం ఉందని ఆర్థికవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. హోర్ముజ్ జలసంధిని పాక్షికంగా మూసివేసినా ద్రవ్యోల్బణం మరో 2.5 శాతం వరకు పెరగవచ్చు. ద్రవ్యోల్బణం పెరుగుతూనే ఉండి, ఆర్థిక వృద్ధి కుంటుపడటాన్ని స్టాగ్ఫ్లేషన్ అంటారు. ఇటువంటి సమయంలో కంపెనీలు కొత్త నియామకాలను నిలిపివేస్తాయి. జీతాల పెంపు ఉండదు, నిరుద్యోగ సమస్య తీవ్రమవుతుంది.ఆదాయ వనరులు తగ్గిపోయి, వస్తువుల ధరలు పెరగడం అనేది సామాన్యుడి పాలిట శాపంగా మారుతుంది. దీనికి తోడు, హోర్ముజ్ జలసంధి గుండా కేవలం చమురు మాత్రమే కాకుండా ఎరువులు, సల్ఫర్, హీలియం వంటి పెట్రోకెమికల్స్ కూడా రవాణా అవుతాయి. ఈ మార్గం మూతపడితే వ్యవసాయ ఖర్చులు, ఫ్యాక్టరీ ఉత్పత్తి వ్యయం పెరిగి, ఆర్థిక వ్యవస్థపై రెండో దశ ద్రవ్యోల్బణ దాడి మొదలవుతుంది.ఆసియా ఖండంలోని భారతదేశం, చైనా, జపాన్ వంటి దేశాలు చమురు దిగుమతులపై ఎక్కువగా ఆధారపడి ఉన్నాయి. సరఫరాలో అంతరాయం ఏర్పడితే రిఫైనరీల ఉత్పత్తి క్షీణించి, దేశీయంగా ఇంధన కొరత ఏర్పడుతుంది. ఇది కేవలం పెట్రోల్ ధరలకే పరిమితం కాకుండా విమాన ప్రయాణాలు, ఆన్‌లైన్ డెలివరీలు, పారిశ్రామిక ఉత్పత్తుల ధరలపై నేరుగా ప్రభావం చూపుతుంది.మరోవైపు, ఈ అనిశ్చితి వల్ల కేంద్ర బ్యాంకులు కూడా వడ్డీ రేట్ల విషయంలో ఒక స్పష్టమైన నిర్ణయానికి రాలేక ఇబ్బంది పడుతున్నాయి. ద్రవ్యోల్బణాన్ని అరికట్టడానికి వడ్డీ రేట్లు పెంచితే వృద్ధి దెబ్బతింటుంది. తగ్గించడానికేమో ధరలు అదుపులో లేవు. ఫలితంగా గృహ రుణాలు, కార్ లోన్లు మరియు వ్యాపార రుణాల ఈఎంఐలు భారంగానే మిగిలిపోయే అవకాశం ఉంది.స్టాక్ మార్కెట్లు ప్రస్తుతం పైకి ప్రశాంతంగా కనిపిస్తున్నప్పటికీ, ఈ ప్రశాంతత కేవలం తాత్కాలికమేనని నిపుణులు హెచ్చరిస్తున్నారు. చాలా ఓడలు ఇంకా మార్గంలోనే ఉండటం వల్ల సరఫరా అంతరాయాల అసలు ప్రభావం కొన్ని వారాల తర్వాత మాత్రమే బయటపడుతుంది. అప్పుడు మార్కెట్లు అకస్మాత్తుగా పతనమయ్యే ప్రమాదం ఉంది. యుద్ధం వేల కిలోమీటర్ల దూరంలో జరుగుతున్నప్పటికీ, దాని ప్రభావం మాత్రం మన వంటగది వరకు చేరుతుంది.వంటగ్యాస్ ధరలు, విద్యుత్ ఛార్జీలు, నిత్యావసరాల పెరుగుదల వల్ల సామాన్యుడి జీవన ప్రమాణాలు దెబ్బతింటాయి. ముగింపులో చెప్పాలంటే, ఈ యుద్ధం కేవలం సైనిక చర్య మాత్రమే కాదు; ఇది ప్రపంచ ప్రజల ఆర్థిక వ్యవస్థపై జరుగుతున్న దాడి. త్వరగా పరిష్కారం దొరకకపోతే, ఈ సంక్షోభం టీవీ వార్తల నుండి నేరుగా మన నిత్య జీవితాల్లోకి ప్రవేశించి తీరుతుంది.

# అమెరికా రాడార్లకు దొరకని చైనా విమానాలు



## రహస్యంగా ఇరాన్ గూటికి చేరడంతో వణుకుతున్న అగ్రరాజ్యం

మధ్యప్రాచ్యంలో నెలకొన్న యుద్ధ వాతావరణం ఇప్పుడు అంతర్జాతీయ దౌత్యానికి పెను సవాలుగా మారింది. అమెరికా సీక్రెట్ ఏజెన్సీలు తాజాగా చైనాపై చేసిన ఆరోపణలు ఈ పరిస్థితిని మరింత క్లిష్టతరం చేశాయి. ఇరాన్‌కు చైనా పరోక్షంగా ఆయుధ సంపత్తిని, ముఖ్యంగా 'మ్యాన్‌పాడ్' వంటి అత్యాధునిక రక్షణ పరికరాలను సరఫరా చేస్తోందని అమెరికా నిఘా వర్గాలు భావిస్తున్నాయి. భుజంపై ఉంచుకుని ప్రయోగించగలిగే ఈ క్షిపణులు శత్రువుల డ్రోన్లు, హెలికాప్టర్లను క్షణాల్లో నేలమట్టం చేయగలవు.ఇరాన్ తన గగనతల రక్షణను బలోపేతం చేసుకోవడానికి ఇవి ఎంతగానో ఉపయోగపడతాయి. అయితే, చైనా ఈ ఆరోపణలను తీవ్రంగా ఖండించింది. తాము ఒక బాధ్యతాయుతమైన దేశమని, యుద్ధాన్ని ప్రోత్సహించే చర్యలకు తాము ఎప్పుడూ దూరంగానే ఉంటామని స్పష్టం చేసింది. అయినప్పటికీ, తాజాగా వెలుగులోకి వచ్చిన 'డార్క్ ఫ్లైట్స్' ఉదంతం అమెరికా అనుమానాలకు బలం చేకూర్చుతోంది.కేవలం 48 గంటల వ్యవధిలో నాలుగు చైనా కార్గో విమానాలు తమ ట్రాన్స్‌పాండర్లను ఆపివేసి రాడార్లకు చిక్కకుండా ప్రయాణించడం అంతర్జాతీయ రక్షణ వర్గాల్లో కలకలం రేపింది.సాధారణంగా విమానం వేగం, ఎత్తు, మార్గాన్ని సూచించే ట్రాన్స్‌పాండర్‌ను ఉద్దేశపూర్వకంగా ఆపివేయడాన్ని నిఘా పరిభాషలో 'డార్క్ ఫ్లైట్' అని పిలుస్తారు. ఇటువంటి పద్ధతులను అత్యంత రహస్యమైన సైనిక కార్యకలాపాలు లేదా సున్నితమైన లావాదేవీల సమయంలోనే ఉపయోగిస్తారు. సామాజిక మాధ్యమాల్లో వస్తున్న కథనాల ప్రకారం.. ఈ విమానాలు ఇరాన్‌కు అవసరమైన మందుగుండు సామాగ్రిని, ఇతర యుద్ధ పరికరాలను చేరవేసినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఒకవేళ ఇవే నిజమైతే, సైనిక సామర్థ్యం పెరగడమే కాకుండా, అమెరికాకు ఆ ప్రాంతంలో ఎదురుదెబ్బ తగిలే అవకాశం ఉంది. చైనా ఈ వార్తలను కొట్టిపారేసినప్పటికీ, అమెరికా ఏజెన్సీలు మాత్రం ఈ పరిణామాలను నిశితంగా గమనిస్తున్నాయి. ప్రస్తుతం అమెరికా, ఇరాన్ మధ్య సంబంధాలు అత్యంత దారుణంగా దెబ్బతిన్నాయి. ఇటీవల ఇస్లామాబాద్‌లో జరిగిన దౌత్యపరమైన చర్చలు ఎటువంటి ఫలితాన్ని ఇవ్వకపోవడంతో ఉద్రిక్తతలు మరింత పెరిగాయి.ఈ చర్చల వైఫల్యం తర్వాత ఇరు దేశాలు మళ్లీ చర్చలకు ప్రయత్నిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో జరుగుతున్న పరిణామాలు మాత్రం యుద్ధ మేఘాలను సూచిస్తున్నాయి. హోర్ముజ్ జలసంధిని మూసివేస్తామన్న ఇరాన్ హెచ్చరికలు ఒకవైపు, చైనా నుంచి అందుతున్నాయని చెబుతున్న ఆయుధ సహాయం మరోవైపు అమెరికాను ఆత్మరక్షణలో పడేశాయి. ప్రపంచ వాణిజ్యానికి కీలకమైన జలసంధి మూతపడితే చమురు ధరలు ఆకాశాన్నంటుతాయని, తద్వారా ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అతలాకుతలమవుతుందని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు.ఇరాన్‌కు రష్యా - చైనాల నుంచి అందుతున్న పరోక్ష మద్దతు, అమెరికా ఏకపక్ష ఆంక్షలకు వ్యతిరేకంగా ఒక కొత్త కూటమిని సృష్టిస్తోంది. చైనా తన ఆర్థిక ప్రయోజనాల కోసం, అమెరికా ప్రాబల్యాన్ని తగ్గించడం కోసం ఇరాన్‌ను ఒక పావుగా వాడుకుంటోందని పాశ్చాత్య దేశాలు విమర్శిస్తున్నాయి. మరోవైపు, ఇరాన్ తన సార్వభౌమాధికారం కోసం పోరాడుతున్నామని, తమకు ఎవరి సహాయం అవసరం లేదని చెప్పుకుంటున్నా, క్షేత్రస్థాయిలో అందుతున్న సాంకేతిక సహకారం వాస్తవాలను వేరేలా చూపుతోంది.ఈ ఆయుధాల తరలింపు వార్తలు నిజమైతే.. మధ్యప్రాచ్యంలో అమెరికా సైనిక వ్యూహాలను ఇరాన్ మరింత సమర్థవంతంగా ఎదుర్కోగలదు. చివరగా, ఈ అంతర్జాతీయ రాజకీయ చదరంగంలో చైనా కార్గో విమానాల అదృశ్యం అనేది ఒక చిన్న సంఘటనలా కనిపించినా, దాని వెనుక ఉన్న వ్యూహాలు భవిష్యత్తులో ప్రపంచ శాంతికి పెను ముప్పుగా మారే ప్రమాదం ఉంది. ఇరు దేశాల మధ్య తదుపరి దఫా చర్చలు విజయవంతం కాకపోతే, ఈ ఆయుధ ప్రదర్శనలు చివరకు ప్రత్యక్ష యుద్ధానికి దారితీసే అవకాశం కనిపిస్తోంది.


# బ్యాంకులు మీ లోన్ అప్లికేషన్‌ను ఎందుకు తిరస్కరిస్తున్నాయి

## అసలు గుట్టు విప్పిన ఆర్థిక నిపుణులు!



చాలా మంది తమ శాలరీ స్లిప్ చూసుకుని మురిసిపోతుంటారు. "నాకు నెలకు లక్షల్లో జీతం వస్తోంది, ఏదైనా బ్యాంక్‌లో పర్సనల్ లోన్ అడిగితే వెంటనే ఇచ్చేస్తారు" అని ధీమాగా ఉంటారు. కానీ, తీరా లోన్ కోసం అప్లై చేసినప్పుడు బ్యాంక్ ఆ అప్లికేషన్‌ను తిరస్కరిస్తుంది. అప్పుడు మనకు కలిగే సందేహం ఒక్కటే.. "అంత జీతం ఉన్నా నాకు లోన్ ఎందుకు ఇవ్వలేదు?" అని. నిజానికి బ్యాంకులు మీ జీతాన్ని మాత్రమే చూడవు, ఆ జీతంతో మీరు ఎలా బతుకుతున్నారు అనేది కూడా గమనిస్తాయి.సంపాదన ఎంత కాదు.. మిగిలేది ఎంతమీరు నెలకు లక్ష రూపాయలు సంపాదిస్తున్నారనుకుందాం. కానీ అందులో 80 వేలు ఇప్పటికే ఉన్న ఈఎంఐలు , ఇంటి అద్దె, క్రెడిట్ కార్డ్ బిల్లులు , ఇతర ఖర్చులకు పోతుంటే.. మీ దగ్గర మిగిలేది కేవలం 20 వేలే. కొత్తగా పర్సనల్ లోన్ ఇస్తే దానికి ఈఎంఐ కట్టే స్తోమత మీకు ఉందా లేదా అని బ్యాంక్ లెక్కగడుతుంది. మీ దగ్గర 'అందుబాటులో ఉన్న ఆదాయం' తక్కువగా ఉంటే, మీ జీతం ఎంత ఎక్కువగా ఉన్నా లోన్ రావడం కష్టమే.గత ప్రవర్తన.. మీ వెంటే ఉంటుంది!మీరు ఏడాది క్రితం ఏదైనా ఒక ఈఎంఐ కట్టడం మర్చిపోయారా? లేదా క్రెడిట్ కార్డ్ బిల్లును లేటుగా చెల్లించారా? మనకు ఇది చిన్న విషయంగా అనిపించవచ్చు. కానీ బ్యాంకుల దృష్టిలో ఇది మీ ఆర్థిక క్రమశిక్షణను సూచిస్తుంది. మీ జీతం ఈరోజు బాగుండవచ్చు, కానీ గతంలో మీరు అప్పులు ఎలా తీర్చారు అనే హిస్టరీని బ్యాంకులు క్షుణ్ణంగా పరిశీలిస్తాయి. ఆ పాత చిన్న తప్పులే ఇప్పుడు మీ లోన్ రిజెక్ట్ అవ్వడానికి ప్రధాన కారణం కావచ్చు.క్రెడిట్ కార్డ్ లిమిట్ మొత్తం వాడుతున్నారామీకు క్రెడిట్ కార్డ్ ఉంది, మీరు దాని బిల్లులు కరెక్ట్‌గా కడుతున్నారు.. అంతా బాగుంది. కానీ, మీ కార్డుకున్న లిమిట్‌లో 80-90% ప్రతి నెలా వాడేస్తున్నారా? అయితే మీరు పూర్తిగా అప్పుల మీద ఆధారపడి జీవిస్తున్నారని బ్యాంక్ భావిస్తుంది. దీనినే 'క్రెడిట్ యుటిలైజేషన్ రేషియో' అంటారు. ఇది ఎక్కువగా ఉంటే కొత్తగా మీకు లోన్ ఇవ్వడానికి బ్యాంకులు వెనుకాడతాయి.పదే పదే జాబ్ మారుతున్నారాబ్యాంకులకు ఆదాయం కంటే 'స్థిరత్వం' ముఖ్యం. మీరు ప్రతి ఆరు నెలలకు ఒకసారి కంపెనీలు మారుస్తుంటే.. మీకు ఆదాయం స్థిరంగా వస్తుందని బ్యాంక్ నమ్మదు. అలాగే, మీరు పని చేసే రంగంలో అనిశ్చితి ఉన్నా బ్యాంకులు లోన్ ఇవ్వడానికి భయపడతాయి.ఒకేసారి అన్ని చోట్లా ట్రై చేస్తున్నారాఒక బ్యాంకులో లోన్ రిజెక్ట్ అవ్వగానే వెంటనే మరో మూడు నాలుగు బ్యాంకుల వెబ్‌సైట్లకు వెళ్లి అప్లై చేయడం పెద్ద తప్పు. మీరు ఎన్నిసార్లు లోన్ కోసం ఎంక్వైరీ చేసినా అది మీ క్రెడిట్ రిపోర్టులో కనిపిస్తుంది. మీరు అప్పు కోసం ఆతృతగా వెతుకుతున్నారని అనిపిస్తే, బ్యాంకులు తమ రిస్క్ తగ్గించుకోవడానికి మీ లోన్ అప్లికేషన్‌ను రిజెక్ట్ చేస్తాయి.శాలరీ ఒక్కటే సరిపోదు!మీ జీతం అనేది లోన్ పొందేందుకు ఒక ద్వారం లాంటిది మాత్రమే. కానీ ఆ ద్వారం దాటి లోపలికి వెళ్లాలంటే మీకు మంచి క్రెడిట్ స్కోరు, స్థిరమైన ఉద్యోగం , అప్పులను మేనేజ్ చేసే సామర్థ్యం ఉండాలి. కాబట్టి, లోన్ కోసం అప్లై చేసే ముందు మీ పాత బాకీలు తీర్చడం, సిబిల్ స్కోరును మెరుగుపరుచుకోవడం వంటివి చేస్తే.. మీ శాలరీకి తగినట్లుగా సులభంగా లోన్ లభిస్తుంది. కేవలం సంపాదన పెంచుకోవడం మాత్రమే కాదు, దాన్ని ఎలా ఖర్చు చేస్తున్నామనేది కూడా ఇక్కడ చాలా ముఖ్యం.

# డేట్ ఆఫ్ బర్త్ మార్చుకోవాలా ఈ సింపుల్ స్టెప్స్ ఫాలో అవ్వండి!




నేటి కాలంలో చిన్న పని నుంచి పెద్ద పని వరకు ఆధార్ కార్డు లేనిదే ఏదీ జరగడం లేదు. పిల్లల స్కూల్ అడ్మిషన్ల దగ్గర నుంచి పాన్ కార్డు, రేషన్ కార్డు అనుసంధానం వరకు ప్రతిచోటా ఆధార్ వివరాలు కచ్చితంగా ఉండాలి. ఒకవేళ మీ ఆధార్‌లో పేరు, అడ్రస్ లేదా పుట్టిన తేదీ తప్పుగా ఉంటే.. భవిష్యత్తులో ప్రభుత్వ పథకాలు పొందడంలో ఇబ్బందులు రావచ్చు. అందుకే, మీ ఆధార్ అప్ డేట్ ప్రక్రియను సకాలంలో పూర్తి చేసుకోవడం చాలా ముఖ్యం.ఆధార్ లో పుట్టిన తేదీని మార్చుకోవడం ఎలాచాలామంది ఆధార్‌లో వివరాలన్నీ ఆన్‌లైన్‌లోనే పూర్తిగా మార్చుకోవచ్చని అనుకుంటారు. కానీ, ప్రస్తుతం నేరుగా ఆన్‌లైన్ ద్వారా పుట్టిన తేదీని మార్చే సదుపాయం అందుబాటులో లేదు. అయితే, మీరు మీ పనిని సులభతరం చేయడానికి అవసరమైన ఫామ్‌ను ఆన్‌లైన్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఆ ప్రాసెస్ ఇక్కడ ఉంది..స్టెప్ 1: ముందుగా అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించండి.స్టెప్ 2: వెబ్‌సైట్‌లో లాగిన్ అయి 'ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ , అప్‌డేట్ ఫామ్' డౌన్‌లోడ్ చేసుకోండి.స్టెప్ 3: ఈ ఫామ్‌ను ప్రింట్ తీసుకుని, మీ దగ్గరలోని ఆధార్ సేవా కేంద్రానికి వెళ్లాలి.స్టెప్ 4: ఫామ్‌లో మీ సరైన పుట్టిన తేదీ , ఇతర వివరాలను తప్పులు లేకుండా నింపండి.స్టెప్ 5: ఫామ్‌తో పాటు మీ పుట్టిన తేదీని ధృవీకరించే ఒరిజినల్ డాక్యుమెంట్లను (ఉదాహరణకు: బర్త్ సర్టిఫికేట్ లేదా మార్కుల మెమో) సమర్పించాలి.స్టెప్ 6: అక్కడ ఉన్న అధికారి మీ పత్రాలను స్కాన్ చేస్తారు. ఈ ప్రక్రియ మొత్తానికి మీరు 75 ఫీజు చెల్లించాల్సి ఉంటుంది.ఎన్నిసార్లు మార్చుకోవచ్చుఆధార్‌లో వివరాలను మార్చుకోవడానికి కొన్ని పరిమితులు ఉన్నాయి. పేరును సాధారణంగా రెండుసార్లు, పుట్టిన తేదీని కేవలం ఒకే ఒక్కసారి మాత్రమే మార్చుకునే అవకాశం ఉంటుంది. ఒకవేళ మీరు ఈ పరిమితి దాటిన తర్వాత కూడా మార్చాలని అనుకుంటే, అది చాలా కఠినమైన తనిఖీలకు గురవుతుంది. దీని కోసం ఒక ప్రత్యేక 'స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్' ను రూపొందించింది. దీనికి సంబంధించిన పూర్తి సమాచారం వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటుంది.ఆధార్ అప్‌డేట్ ఎందుకు ముఖ్యం మీ ఆధార్, పాన్ , రేషన్ కార్డులలో వివరాలు ఒకేలా ఉండాలి. పుట్టిన తేదీలో చిన్న తేడా ఉన్నా బ్యాంక్ అకౌంట్ తెరవడానికి లేదా పాస్‌పోర్ట్ దరఖాస్తు చేసుకోవడానికి ఇబ్బందులు ఎదురవుతాయి. అందుకే, మీ ఆధార్‌ను ఎప్పటికప్పుడు అప్‌డేట్‌గా ఉంచుకోవడం మీ బాధ్యత.ఆధార్ అనేది మన గుర్తింపు కార్డు మాత్రమే కాదు, అది మన ఆర్థిక లావాదేవీలకు పునాది. కాబట్టి, ఎటువంటి తప్పులున్నా వెంటనే సరిదిద్దుకోండి. పైన చెప్పిన పద్ధతిలో ఫామ్ నింపి దగ్గరలోని ఆధార్ కేంద్రానికి వెళ్తే మీ ఆధార్ అప్ డేట్ పని సులభంగా పూర్తవుతుంది. ముఖ్యంగా డాక్యుమెంట్లు తీసుకువెళ్లేటప్పుడు అవి చెల్లుబాటు అయ్యేవి అవునో కాదో ఒకసారి వెబ్‌సైట్‌లో చెక్ చేసుకోండి.

# కాలంతో పాటు స్ట్రాటెజీ కూడా మారాలి!


## మీ పోర్ట్‌ఫోలియోలో బంగారం ఎందుకు ఉండాలంటే



పెట్టుబడి రంగంలో అనేక మార్పులు వచ్చినప్పటికీ, ఒక వైవిధ్యమైన పోర్ట్ ఫోలియో లో బంగారం తన ప్రత్యేకతను చాటుకుంటూనే ఉంది. ఆర్థిక చక్రాలు మారినా, తరాలు గడిచినా బంగారం అనేది సంపదను భద్రపరిచే ఒక నమ్మకమైన సాధనంగా నిలుస్తోందని హెచ్‌ఎస్బీసీ మ్యూచువల్ ఫండ్ సీఈఓ కైలాష్ కులకర్ణి పేర్కొన్నారు.నేటి వేగంగా మారుతున్న ఆర్థిక మార్కెట్లలో పెట్టుబడిదారులు కేవలం ఒకే రకమైన ఆస్తి పై ఆధారపడటం ప్రమాదకరం. అందుకే వైవిధ్యీకరణ అనేది పెట్టుబడి మౌలిక సూత్రంగా మారింది. ఈ క్రమంలో బంగారం అనేది ఒక ముఖ్యమైన భాగమని ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారు. బంగారం విలువ దాని కొరత, మన్నికపై ఆధారపడి ఉంటుంది, అందుకే ఇది దశాబ్దాలుగా తన ప్రాముఖ్యతను కోల్పోలేదు.రిస్క్ తగ్గించే 'డైవర్సిఫయర్'స్టాక్ మార్కెట్లు ఒడిదుడుకులకు లోనైనప్పుడు లేదా అంతర్జాతీయంగా అనిశ్చితి నెలకొన్నప్పుడు బంగారం ఒక రక్షణ కవచంలా పనిచేస్తుంది. గత రెండు దశాబ్దాల చరిత్రను పరిశీలిస్తే, అనేక సంక్షోభ సమయాల్లో బంగారం సానుకూల ఫలితాలను ఇచ్చింది. ఉదాహరణకు, 2020లో కరోనా లాక్డౌన్ సమయంలో ప్రపంచ మార్కెట్లు కుప్పకూలినా, బంగారం మాత్రం 28 శాతం రాబడిని ఇచ్చి ఇన్వెస్టర్లను ఆదుకుంది. పోర్ట్‌ఫోలియోలో కొంత శాతం బంగారం ఉండటం వల్ల మొత్తం పెట్టుబడిపై రిస్క్ తగ్గుతుంది.మారుతున్న పెట్టుబడి పద్ధతులు: ఒకప్పుడు బంగారం అంటే కేవలం నగల రూపంలోనే భద్రపరచుకునేవారు. కానీ ఇప్పుడు గోల్డ్ ఈటీఎఫ్‌లు , గోల్డ్ ఫండ్ ఆఫ్ ఫండ్స్ వంటి ఆర్థిక ఉత్పత్తుల ద్వారా చాలా పారదర్శకంగా పెట్టుబడి పెట్టవచ్చు. భౌతిక బంగారంతో వచ్చే స్టోరేజ్ సమస్యలు, తరుగు , మేకింగ్ ఛార్జీల భయం లేకుండా స్టాక్ ఎక్స్ఛేంజీల ద్వారా వీటిని కొనుగోలు చేయవచ్చు. ప్రపంచవ్యాప్తంగా ఈటీఎఫ్ ల డిమాండ్ రికార్డు స్థాయికి చేరుకోవడం, ఇన్వెస్టర్లు డిజిటల్ బంగారం వైపు మళ్లుతున్నారని స్పష్టం చేస్తోంది.భారతదేశంలో పెరుగుతున్న అవగాహనప్రపంచంలోనే అత్యధికంగా బంగారాన్ని వినియోగించే దేశాల్లో భారత్ ఒకటి. అయితే ఇప్పుడు భారతీయులు కూడా కేవలం భౌతిక బంగారంపైనే కాకుండా, మ్యూచువల్ ఫండ్స్ , ఈటీఎఫ్‌ల ద్వారా పసిడిపై పెట్టుబడి పెట్టడానికి ఆసక్తి చూపుతున్నారు. డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ల అందుబాటు, పోర్ట్‌ఫోలియో మేనేజ్‌మెంట్‌పై అవగాహన పెరగడం వల్ల ఈ మార్పు కనిపిస్తోంది.పెట్టుబడిదారులకు సూచనఆధునిక పోర్ట్ ఫోలియో నిర్మాణంలో బంగారం కేవలం ఒక లోహం మాత్రమే కాదు, అది ఒక వ్యూహాత్మక ఆస్తి. మార్కెట్ పరిస్థితులు ఎలా ఉన్నా, మీ మొత్తం పెట్టుబడిలో కొంత భాగాన్ని బంగారం కు కేటాయించడం వల్ల స్థిరత్వం లభిస్తుంది. దీర్ఘకాలిక ఆర్థిక ప్రణాళికలు చేసుకునే వారు ఈటీఎఫ్‌లు లేదా గోల్డ్ ఫండ్స్ ద్వారా క్రమబద్ధంగా పెట్టుబడి పెట్టడం ద్వారా గరిష్ట ప్రయోజనం పొందవచ్చు. బంగారం మీ సంపదకు భద్రతను ఇవ్వడమే కాకుండా, కష్టకాలంలో ద్రవ్యోల్బణాన్ని తట్టుకునే శక్తిని ఇస్తుంది.

# మీ డబ్బుపై 8% లాభం కావాలా

## ఈ బ్యాంకుల్లో చేస్తే కాసుల వర్షమే!




మధ్యతరగతి వాళ్లు అలాగే సురక్షితమైన రాబడిని కోరుకునే ఇన్వెస్టర్లు నేటికీ ఫిక్స్‌డ్ డిపాజిట్స్ వడ్డీకే మొదటి ప్రాధాన్యత ఇస్తారు. స్టాక్ మార్కెట్ ఒడిదుడుకులతో సంబంధం లేకుండా, నిర్ణీత కాలానికి గ్యారెంటీ రిటర్న్స్ ఇచ్చే ఫిక్స్‌డ్ డిపాజిట్లలో పెట్టుబడి పెట్టడం భారతీయుల అలవాటు. అయితే, అన్ని బ్యాంకులు ఒకే రకమైన వడ్డీని ఇవ్వవు. ఏప్రిల్ 2026 నాటి తాజా గణాంకాల ప్రకారం, ప్రభుత్వ రంగ బ్యాంకుల కంటే కొన్ని ప్రైవేట్, స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు అత్యధిక వడ్డీని ఆఫర్ చేస్తున్నాయి.స్మాల్ ఫైనాన్స్ బ్యాంకుల హవా!ప్రస్తుతం స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు తమ కస్టమర్లను ఆకట్టుకోవడానికి 8 శాతం వరకు వడ్డీని అందిస్తున్నాయి.సూర్యోదయ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్: అత్యధికంగా ఏడాదికి 8.10% వడ్డీని ఇస్తోంది. స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్: 8.00% వడ్డీతో గట్టి పోటీనిస్తోంది.శివాలిక్ , జన స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు: వరుసగా 7.80% , 7.77% వడ్డీని అందిస్తున్నాయి. మీరు రిస్క్ తీసుకోకుండా కొంచెం ఎక్కువ లాభం ఆశించే వారైతే, ఈ బ్యాంకులు మంచి ఆప్షన్ కావచ్చు.ప్రైవేట్, ప్రభుత్వ రంగ బ్యాంకుల పరిస్థితిపెద్ద ప్రైవేట్ బ్యాంకులు సాధారణంగా 7% నుండి 7.25% మధ్య వడ్డీని ఆఫర్ చేస్తుండగా, ఎస్‌బిఎం బ్యాంక్ ఇండియా ఏకంగా 7.85% వడ్డీని ఇస్తోంది. ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ 7.40% వడ్డీని అందిస్తోంది. ఇక నమ్మకానికి మారుపేరుగా భావించే ప్రభుత్వ రంగ బ్యాంకుల విషయానికి వస్తే, వడ్డీ రేట్లు కొంచెం తక్కువగా ఉన్నాయి. పంజాబ్ & సింద్ బ్యాంక్ 6.75% ఇస్తుండగా, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, కెనరా బ్యాంక్, పీఎన్‌బీ వంటి బ్యాంకులు 6.60% నుండి 6.65% మధ్య వడ్డీని ఆఫర్ చేస్తున్నాయి. విదేశీ బ్యాంకుల్లో డ్యుయిష్ బ్యాంక్ 7% వడ్డీతో మెరుగైన స్థానంలో ఉంది.కేవలం వడ్డీ రేటే కాదు.. ఇవి కూడా గమనించండి!కేవలం వడ్డీ రేటు ఎక్కువగా ఉందని కళ్లు మూసుకుని ఇన్వెస్ట్ చేయకండి. మీరు డిపాజిట్ చేసే ముందు సదరు బ్యాంకు యొక్క భద్రత , అవసరమైనప్పుడు డబ్బును వెనక్కి తీసుకునే వెసులుబాటు , మెచ్యూరిటీ కంటే ముందే డబ్బు విత్ డ్రా చేస్తే పడే పెనాల్టీల గురించి కూడా ఆరా తీయాలి. సాధారణంగా 1 నుండి 5 ఏళ్ల కాలపరిమితి గల డిపాజిట్లకు ఎక్కువ డిమాండ్ ఉంటోంది.సరైన నిర్ణయమే మీ సంపద!మీరు కష్టపడి సంపాదించిన డబ్బును ఎక్కడ డిపాజిట్ చేయాలనేది మీ ఆర్థిక లక్ష్యాల మీద ఆధారపడి ఉంటుంది. ప్రస్తుతం ఉన్న వడ్డీ రేట్లు ను బట్టి చూస్తే, స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు అత్యుత్తమ రాబడిని ఇస్తున్నాయి. అయితే, భారీ మొత్తంలో డిపాజిట్ చేసేటప్పుడు వివిధ బ్యాంకుల్లో విభజించి పెట్టుబడి పెట్టడం మంచిది. దీనివల్ల రిస్క్ తగ్గడమే కాకుండా, రాబడిని గరిష్టంగా పొందే అవకాశం ఉంటుంది. పెట్టుబడి పెట్టే ముందు సంబంధిత బ్యాంకు వెబ్‌సైట్ లేదా బ్రాంచ్‌కు వెళ్లి తాజా నిబంధనలను ఒకసారి సరిచూసుకోవడం మర్చిపోవద్దు.

# కోటి హెల్మెట్లు... భారత మార్కెట్‌లో 'స్టీల్‌బర్డ్' జోరు

## స్టీల్‌బర్డ్ హెల్మెట్లు కోటి యూనిట్ల అమ్మకాలు పూర్తి

## సరసమైన ధర, సర్టిఫికేషన్‌తో భారీ ప్రజాదరణ

## ఇది రైడర్ల నమ్మకానికి నిదర్శనమన్న స్టీల్‌బర్డ్ ఎండీ

## దేశవ్యాప్తంగా రిటైల్ షాపుల విస్తరణకు కంపెనీ ప్రణాళిక



ప్రముఖ హెల్మెట్ల తయారీ సంస్థ స్టీల్‌బర్డ్ హై-టెక్ ఇండియా, భారత మార్కెట్‌లో ఓ అరుదైన మైలురాయిని అందుకుంది. సంస్థకు చెందిన పాపులర్ సిరీస్ హెల్మెట్లు ఏకంగా 1 కోటి (10 మిలియన్) యూనిట్ల అమ్మకాలను పూర్తి చేశాయి. దేశంలో సరసమైన ధరలో లభించే సర్టిఫైడ్ హెల్మెట్లకు పెరుగుతున్న ఆదరణకు ఈ విజయం నిదర్శనంగా నిలుస్తోందికేవలం రూ. 969 ప్రారంభ ధరతో లభించడం, నాణ్యతా ప్రమాణాలను పాటించడం =ాశ సిరీస్ విజయంలో కీలక పాత్ర పోషించాయి. దీంతో రోజువారీ ప్రయాణికులు, యువ రైడర్లకు నాణ్యమైన భద్రత అందుబాటులోకి వచ్చింది. పట్టణాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో కూడా స్టీల్‌బర్డ్ తన విస్తృతమైన డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ ద్వారా ఈ హెల్మెట్లను ప్రజలకు చేరువ చేసింది.ఈ విజయంపై స్టీల్‌బర్డ్ మేనేజింగ్ డైరెక్టర్ రాజీవ్ కపూర్ హర్షం వ్యక్తం చేశారు. "కోటి హెల్మెట్ల అమ్మకాల మార్కును దాటడం మాపై లక్షలాది మంది రైడర్లు చూపిన నమ్మకాన్ని ప్రతిబింబిస్తుంది. సర్టిఫైడ్ హెల్మెట్లను అందరికీ అందుబాటులోకి తెచ్చి, రోడ్డు భద్రతను పెంచే జాతీయ ప్రయత్నాలకు మేము మద్దతిస్తున్నందుకు గర్వంగా ఉంది" అని తెలిపారు.ప్రస్తుతం దేశవ్యాప్తంగా 200కి పైగా ఎక్స్‌క్లూజివ్ రైడర్ షాపులు నిర్వహిస్తున్న స్టీల్‌బర్డ్, వాటి సంఖ్యను 1,000కి పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. అధునాతన ఫీచర్లతో కొత్త మోడళ్లను కూడా తీసుకురావడానికి కంపెనీ ప్రణాళికలు రచిస్తోంది. ఈ మైలురాయి, దేశంలో బాధ్యతాయుతమైన రైడింగ్ పట్ల పెరుగుతున్న సానుకూల దృక్పథాన్ని సూచిస్తోంది.


## ధర్మ రక్షణ కోసం పరశురాముడి ఆగమనం.. 'మహావతార్ పరశు రామ్' మోషన్ పోస్టర్ రిలీజ్


భారతీయ చలనచిత్ర రంగంలో యానిమేటెడ్ చిత్రాల సత్తాను చాటిన 'మహావతార్ నరసింహ' అఖండ విజయం తర్వాత, 'మహావతార్ సినిమాటిక్ యూనివర్స్' నుంచి రెండో అడుగు పడింది. హోంబలే ఫిల్మ్స్ మరియు క్లీమ్ ప్రొడక్షన్ సంయుక్తంగా నిర్మిస్తున్న అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం "మహావతార్ పరశురామ్" మోషన్ పోస్టర్‌ను నేడు పరశు రామ జయంతి సందర్భంగా చిత్ర బృందం విడుదల చేసింది. కేవలం 40 కోట్ల బడ్జెట్‌తో రూపొంది, బాక్సాఫీస్ వద్ద 300 కోట్లకు పైగా వసూళ్లతో రికార్డు సృష్టించిన 'మహావతార్ నరసింహ' చిత్రానికి కొనసాగింపుగా వస్తున్న ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. దర్శకుడు అశ్విన్ కుమార్ విష్ణుమూర్తి దశావతారాల ఆధారంగా మొత్తం ఏడు చిత్రాలను ఈ యూనివర్స్‌లో భాగంగా రూపొందిస్తుండగా, రెండో చిత్రంగా పరశురాముడి కథను ఎంచుకున్నారు. తాజాగా విడుదలైన పోస్టర్‌లో యుద్ధ భూమిలో రక్తసిక్తమైన గొడ్డలిని ధరించి, రౌద్ర రూపంలో ఉన్న పరశురాముడిని చూపిస్తూ "ధర్మం పతనమైనప్పుడు పరశురాముడు ఉద్భవిస్తాడు.. ఆయన పాలకుడు కాదు, అధర్మాన్ని అంతమొందించే శక్తి" అని పేర్కొనడం విశేషం.



## ఆధ్యాత్మిక కలయిక.. 'వాల్మీకి రామాయణం' కోసం జతకట్టిన ఇళయరాజా!

భారతీయ సంగీత శిఖరం, మాస్ట్రో ఇళయరాజా మరో అద్భుతమైన ఆధ్యాత్మిక ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు. బాలీవుడ్ నుంచి ప్రతిష్టాత్మక 'వాల్మీకి రామాయణం' రాబోతుండగా ఈ చిత్రానికి ఆయన సంగీతం అందించబోతున్నాడు. ఈ విషయాన్ని తెలియజేస్తూ, ఇదొక ఆధ్యాత్మిక కలయిక.. సంగీతం ఇప్పుడు ఒక నైవేద్యం అంటూ చిత్ర బృందం సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. భావనా తల్వార్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం, వాల్మీకి మహర్షి రచించిన అసలు సిసలు రామాయణ ఇతిహాసాన్ని వెండితెరపై ఆవిష్కరించనుంది. ఇప్పటికే భారీ అంచనాలు ఉన్న ఈ చిత్రానికి ఇళయరాజా తన సంగీతంతో ప్రాణం పోయనున్నారు. విజువల్స్ మరియు సంగీతం పరంగా అత్యున్నత ప్రమాణాలతో రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రం 2026 అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.



## నభా నటేశ్ నాగబంధం మూవీ.. మరో సాంగ్ రిలీజ్

విరాట్ కర్ణ, నభా నటేశ్, ఐశ్వర్య మీనన్ ప్రధానపాత్రల్లో వస్తోన్న మూవీ నాగబంధం. ఈ మూవీకి అభిషేక్ నామా దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రంలో ఈ సినిమాలో జగపతిబాబు కీలక పాత్రలో నటిస్తున్నారు. ఇప్పటికే మూవీ నుంచి ఫస్ట్ సింగిల్‌తో పాటు టీజర్ కూడా చేశారు. వీటికి ఆడియన్స్ నుంచి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఈ మూవీని ఎన్ఐకే స్టూడియోస్, అభిషేక్ పిక్చర్స్ పతాకంపై కిషోర్ అన్నపురెడ్డి, నిషితా నాగిరెడ్డి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. తాజాగా ఈ మూవీ నుంచి మరో సాంగ్ రిలీజ్ చేశారు మేకర్స్. సుర సుర అంటూ సాగే పాటను విడుదల చేశారు. ఈ పాటకు కాసర్ల శ్యామ్ లిరిక్స్ అందించగా.. కనకవ్వ, నల్గొండ గద్దర్, అనురాగ్ కులకర్ణి, కాల భైరవ, మంగ్లీ, సాహితి చాగంటి ఆలపించారు. ఈ పాటను జునైద్ కుమార్, అభే కంపోజ్ చేశారు. ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా జులై 3న థియేటర్లలో రిలీజ్ కానుంది.



## 17 రోజుల్లో రూ.200 కోట్లు.. రికార్డులు బద్దలు కొడుతున్న 'వాళా2'

ఇంటర్నెట్‌డెస్క్: మలయాళ బాక్సాఫీస్ వద్ద వసూళ్ల వర్షం కురిపిస్తోంది 'వాళా2'. కొత్త నటీనటులతో సావిన్ ఎస్ఏ రూపొందించిన ఈ మూవీ ఇప్పటివరకూ రూ.200 కోట్లు (గ్రాస్) వసూలు చేసినట్లు ట్రేడ్ వర్గాలు అంచనా వేశాయి. మలయాళ ఇండస్ట్రీలో అతి తక్కువ సమయంలో కేవలం 17 రోజుల్లోనే ఈ స్థాయి వసూళ్లు రాబట్టం విశేషం. 'వాళా2' బాక్సాఫీస్ వద్ద రూ.200 కోట్లు మార్కును దాటడంతో మరో రికార్డును కూడా సృష్టించింది. మలయాళ చిత్ర పరిశ్రమలో అత్యధిక వసూళ్లు సాధించిన టాప్-5 చిత్రాల్లో ఒకటిగా నిలిచింది. ఈ మూవీ కన్నా ముందు నెం.1 స్థానంలో లోక చాప్టర్1: చంద్ర' (రూ.300 కోట్లు) ఉండగా ఆ తర్వాత 'ఎల్2: ఎంపురాన్', 'మంజుమ్మల్ బాయ్స్', 'తుడరుమ్', చిత్రాలు ఉన్నాయి. 'వాళా' చిత్రానికి కొనసాగింపుగా వచ్చిన చిత్రమే 'వాళా: బయోపిక్ ఆఫ్ ఎ బిలియన్ బ్రోస్'. హషీర్, అలన్, అజిన్, వినాయక్ అనే విద్యార్థుల జీవితంలో జరిగిన సంఘటనల సమాహారమే ఈ చిత్రం. రూ.5కోట్ల బడ్జెట్‌తో రూపొందిన ఈ మూవీ ఏప్రిల్ 2న మలయాళంలో విడుదలైంది. తొలి రోజు నుంచే హిట్ టాక్‌ను సొంతం చేసుకుని బాక్సాఫీస్ వద్ద వసూళ్ల వర్షం కురిపిస్తోంది. తెలుగు నిర్మాత సాహు గారపాటి ఈ చిత్రానికి ఒక నిర్మాత కావడం గమనార్హం. మలయాళంలో హిట్ అయిన నేపథ్యంలో షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి ఏప్రిల్ 24న ఈ మూవీని తెలుగులోనూ విడుదల చేస్తున్నారు.



## సబ్‌స్క్రిప్షన్ సెగ.. క్లారిటీ ఇచ్చిన టాలీవుడ్ హీరోయిన్

రీసెంట్ టైంలో ఇన్‌స్టా సబ్‌స్క్రిప్షన్‌తో యాంకర్ విష్ణుప్రియ లాంటి వాళ్లు లక్షలు సంపాదిస్తున్నారనే విషయం హాట్ టాపిక్ అయిపోయింది. ఇందులో భాగంగా రూ.399 కడితే అర్థ నగ్న వీడియోలు పోస్ట్ చేస్తుందనే ఆరోపణలతో ఈమెపై విజయవాడలో కేసు కూడా పెట్టారు. ఈ ఫిర్యాదు మాటేమో గానీ ఈ వివాదం జరగక ముందు విష్ణుప్రియకు ఉన్న సబ్‌స్క్రైబర్స్ ఇప్పుడు ఏకంగా మూడు రెట్లు పెరిగారు. ఈమె సంగతి పక్కనబెట్టి తెలుగు హీరోయిన్ అనన్య నాగళ్లపై పడ్డారు. వకీల్‌సాబ్, మల్లేశం తదితర సినిమాల్లో నటించిన తెలుగు హీరోయిన్ అనన్య నాగళ్ల కూడా ఇన్‌స్టా సబ్‌స్క్రిప్షన్ పేరిట లక్షల సంపాదించేస్తుందని విష్ణుప్రియని వదిలేసి ఈమెపై పడ్డారు. దీంతో తప్పక ఈ వివాదంపై క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేసింది. తను ఈ సబ్‌స్క్రిప్షన్‌ని మొదలుపెట్టింది అంతా ఓ కమ్యూనిటీలా కలిసి ఉండేందుకే అని చెప్పుకొచ్చింది. అలానే తన దినచర్యలో చేసే వాటి గురించి చెప్పేందుకే ఈ సబ్‌స్క్రిప్షన్ మొదలుపెట్టానని చెబుతూ.. గతేడాది ఏప్రిల్ 7వ తేదీన పోస్ట్ చేసిన వీడియోని ఇప్పుడు షేర్ చేసింది. ఈ వీడియోలో అనన్య.. ఓం నమః శివాయ మంత్రాన్ని 21 రోజులు 108 సార్లు చదివితే మనసు ప్రశాంతంగా మారుతుందని చెబుతూ కనిపించింది. అలా 2025లోనే సబ్‌స్క్రిప్షన్ గురించి వీడియో చేసి రిలీజ్ చేశానంటూ అనన్య క్లారిటీ ఇచ్చింది. ఇన్‌స్టా సబ్‌స్క్రిప్షన్ గురించి కొన్ని అనవసరమైన కామెంట్లు చూస్తున్నానని, అందుకే వివరణ ఇస్తున్నట్లు వెల్లడించింది. ఈ వీడియో ద్వారా తను సబ్‌స్క్రిప్షన్‌లో గ్లామరస్ ఫొటోలు గానీ, బూతు కంటెంట్ గానీ పోస్ట్ చేయట్లేదని పరోక్షంగా చెప్పే ప్రయత్నం చేసింది. మరి ఇప్పుడైనా ఈమెపై విమర్శలు తగ్గుతాయా లేదా అనేది చూడాలి?

PRINTED, PUBLISHED AND OWNER BY B.JAVEED BASHA Printed at M/S Aliya Publication, #7/235 - A Maniyar Street,Near Main Bazar, Tadipatri - 515411,Anantapur District Andra Pradesh, Published at M/S Aliya Publication, #7/235-A Maniyar Street,Near Main Bazar Tadipatri - 515411 ,Anantapur District,Andra Pradesh - 515411 EDITOR B.JAVEED BASHA RNI. NO : APTEL/2022/90211, Cell : 83339 79192 , 83339 75354 , E-mail : akshratimes@gmail.com